నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ : స్పీకర్ పోచారం

హైదరాబాద్, జులై 14:దేశంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, దేశానికే దిక్సూచి లాంటిది సీఎం కేసీఆర్ పరిపాలన అని తెలంగాణ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో 29 రాష్ట్రాలలో ఐదు ఆరు రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాల్లో రెండు ప్రధాన పార్టీలు అధికారంలో ఉన్నాయని, వారు పాలిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు లేవని అన్నారు.

గత ఎనిమిదేళ్లుగా తెలంగాణలో చేపట్టిన హరితహారం కారణంగానే నేడు రాష్ట్రంలో వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులు అన్నీ నిండుకున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన రైతుబంధు రైతుబీమా కల్యాణ లక్ష్మి ఆసరా పింఛన్లు తదితర పథకాలు పేదలకు బాసటగా నిలిచాయని అన్నారు.

హైదరాబాద్ శుక్రవారం 15-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:28 సంచిక: 278 పేజీలు:6 వెల: రూ.1/-

జిల్లాలో ఒక్క ప్రాణనష్టం ఉండొద్దు.. అధికారులు అలర్ట్‌గా ఉండాలి: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, జులై 14 (నేటి నిజం ప్రతినిధి): భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎలాంటి ప్రాణం నష్టం జరగకుండా చూడాలని ఐటి మున్సిపల్ భారీ పరిశ్రమ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అధికారులను ఆదేశించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి కేటీఆర్ అధికారం ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా జులైలో అత్యధిక వర్షపాతం నమోదయిందని ప్రాథమిక సమాచారం ప్రకారం సాధారణంగా కంటే 450% ఎక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ప్రాంతాల్లో మాదిరిగా అసాధారణమైన పరిస్థితులు జిల్లాలో లేవని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఉదాసీనంగా వ్యవహరించకుండా లక్ష్యంగా ఉండొద్దని ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికప్పుడు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో పరిస్థితులను పర్యవేక్షించాల్సి ందిగా ఆదేశించారు.

జిల్లాలోని 656 చెరువుల పరిస్థితి పై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని చెరువులు పటిష్టంగా ఉన్నాయని జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి మంత్రికి వివరించారు. బోయిన్పల్లి ఇల్లంతకుంట మండలాల్లో మధ్యమానరు జలాశయం వీక్షించేందుకు వెళ్లే సందర్శనలను నియంత్రించాలని అన్నారు. సిరిసిల్ల పట్టణం శ్రీనగర్ కాలనీలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని అన్నారు. అభివృద్ధి పనులు జరిగే సైట్లలో హెచ్చరిక బోర్డులు పెట్టాలని బ్యారికెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీరథ నీరు కలుస్తాం కాకుండా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాలోని సరఫరా చేసిన వీటిని ఎప్పటికప్పుడు పరీక్షించాలని ఆదేశించారు.

రాబోయే 5గంటల్లో జిల్లాల్లో అతిభారీ వర్షాలు..!

హైదరాబాద్, జులై 14: రాబోయే ఐదుగంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఎనిమిది జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలో అతిభారీ వర్షాలు కురుస్తాయని చెప్పిన వాతావరణ శాఖ.. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరో వైపు రాష్ట్రవ్యా ప్తంగా రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కరీంనగర్, నిజా మాబాద్, నిర్మల్‌లో మోస్తరు వర్షాలు కురిశాయి.

రాష్ట్రంలో వరదలు, పునరావాస చర్యలపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్, జులై 14:రాష్ట్రంలో వరదలు, పునరావాస చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ గురువారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. రాష్ట్రంలో 19,071 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. భారీ వర్షాలు, వరదలు ఉన్నా పరిస్థితులు అదుపులోనే ఉన్నాయన్నారు. వానలు, వరదలతో ఎక్కడా భారీ నష్టాలు జరుగలేదని స్పష్టం చేశారు. గోదావరి నది పరీవాహక జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

ములుగు, భూపాలపల్లి, భద్రాచలం జిల్లాల్లో అప్రమత్తంపై ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు వరదలతో చిక్కుకున్న వందలాది మందిని కాపాడినట్లు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 16 మందిని రక్షించాయని, మరో ఇద్దరిని వైమానికదళం రక్షించిందని సీఎస్ సోమేశ్ చెప్పారు. రాష్ట్రంలో 233 ప్రత్యేక శిబిరాల్లో 19,071 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. భద్రాచలం జిల్లాలో 43 శిబిరాల్లో 6,318 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ములుగు జిల్లాలో 4,049 మందికి, భూపాపల్లి జిల్లాలో 20 శిబిరాల్లో 1,226 మందికి ఆశ్రయం కల్పించినట్లు సీఎస్ వివరించారు.

గోదావరి మహోగ్రరూపం.. భద్రాచలం, బూర్గంపాడులో 144 సెక్షన్



కొత్తగూడెం, జులై 14: గోదావరి నది మహోగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద ప్రమాదకర స్థాయిలో నీటిమట్టం పెరుగుతున్న. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో 144 సెక్షన్ విధించారు. ప్రజలెవరూ ఇండ్ల నుంచి బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. భద్రాచలం బ్రిడ్జిపై గురువారం సాయంత్రం 5 గంటల నుంచి రాకపోకలు నిలిపివేస్తున్నామని చెప్పారు. వరద ముంపు దృష్ట్యా వంతెనపై రెండ్రోజులపాటు రాకపోకలు ఆపేస్తున్నామని వెల్లడించారు. ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 60.30 అడుగులకు చేరింది. నదిలో ప్రస్తుతం 18.16 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. దీంతో భద్రాచలం పట్టణాన్ని వరదనీరు చుట్టుముడుతున్నది. పట్టణంలోని కొత్తకాలనీ, సుభాష్‌నగర్ కాలనీ, ఏఎంసీ కాలనీ, అయ్యప్ప కాలనీ, రామాలయం ప్రాంతంలోకి వరద నీరు చేరింది.

శరవేగంగా 'నీరా కేఫ్' నిర్మాణ పనులు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, జులై 14: నీరా కేఫ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో నీరా కేఫ్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గీత వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నీరా కేఫ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ?దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో నీరా కేఫ్ ను నిర్మిస్తున్నామన్నారు. నీరా ఆమ్మకంలో భాగంగా నీరా బాటిల్ల డిజైన్‌లను, లేబుల్స్‌ను పరిశీలించారు.

అనంతరం నెక్లెస్ రోడ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నా నీరా కేఫ్ నిర్మాణ పనులను అబ్కారీ శాఖ డైరెక్టర్సర్వరాజ్ అహ్మద్, టూరిజం ఎండీ మనోహర్‌తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

నీరాను గౌడ వృత్తిదారులు మాత్రమే ఉత్పత్తి, అమ్మకాలు జరిపేలా సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నీరా కేఫ్ లను నిర్మిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో అబ్కారీ శాఖ జాయింట్ కమిషనర్ అజయ్ రావు, డిప్యూటీ కమిషనర్ దేవిడ్ రవికాంత్, దత్తరాజ్ గౌడ్, సహాయ కమిషనర్ చంద్రయ్య, ఈఎన్‌లు సత్యనారాయణ, రవీందర్ రావు, అరుణ్ కుమార్, నవీన్, పవన్, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ముప్పు.. కడెం ప్రాజెక్టుకు తగ్గిన వరద ఉధృతి

కడెం, జులై 14: కడెం ప్రాజెక్టుకు ముప్పు తప్పింది. వరద ఉధృతి తగ్గడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఎగువన భారీ వర్షాలతో ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. అయితే ఇన్ ఫ్లోకు తగినగట్లుగా ఔట్ ఫ్లో లేకపోవడంతో ప్రాజెక్టు కట్టలపైనుంచి వరద ప్రవహించింది. దీంతో ప్రాజెక్టుకు ఎప్పుడు ఏమవుతుందోనని అంతా ఆందోళన చెందారు. అయితే ప్రస్తుతానికి వరద శాంతించడంతో ప్రాజెక్టుకు ప్రమాదం తప్పింది.భారీ వరదల నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రాజెక్టు వద్ద ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ చూడలేదని, ప్రాజెక్టును కాపాడేందుకు మానవ ప్రయత్నాలు అన్ని చేశామని అన్నారు. ఎట్టకేలకు వర్షాలు తగ్గడంతో పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం కడెం ప్రాజెక్టుకు ఎలాంటి ఢోకా లేదని చెప్పారు.ప్రజలు ఆందోళన చెందవద్దని, ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు. వరద ఉధృతి మరింత తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా అంతే మొత్తంలో వరద దిగువకు వెళుతున్నదని చెప్పారు. మొత్తం 17 గేట్ల ద్వారా నీటి విడుదల చేస్తున్నామన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్ననామని, వరద ఉధృతిని బట్టి క్రమంగా గేట్లను దించేస్తామని పేర్కొన్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ అధికారులు సమర్థవంతంగా పనిచేశాని అభినందించారు.

టాస్క్ ద్వారా అందిస్తున్న శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, జులై 14 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా తెలంగాణ సర్కారు అందిస్తున్న ఉద్యోగ అర్హత , నైపుణ్యాల అభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కే తారకరామారావు పిలుపునిచ్చారు. సిరిసిల్లలోని కలెక్టరేట్‌లో ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకున్న అభ్యర్థులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, టాస్క్ సిరిసిల్ల సెంటర్‌లో కొత్తగా ఎనిమిది కోర్సుల్లో శిక్షణనిచ్చేందుకు నిర్ణయించామని చెప్పారు.

ఈ సారి హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్ అండ్ ఎస్‌సీఎం, బ్యాంకింగ్ పరీక్ష తయారీ, టాలీ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్, పైథాన్ ప్రోగ్రామింగ్, డేటాబేస్ అండ్ ఎస్‌క్యూఎల్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, క్లౌడ్ ఫండమెంటల్స్‌లో శిక్షణనిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ వివరించారు.

జిల్లాలో వచ్చే ఆరు నెలల్లో రెండు వేల మందికి శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. స్కిల్, రీ స్కిల్, అప్ స్కిల్ ద్వారా ఎంచుకున్న రంగాల్లో రాణించొచ్చని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఎనిమిదేళ్లలో లక్షా 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. కొత్తగా 81 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు.

ఎప్పటికప్పుడు నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రైవేట్ రంగంలో విస్తృత అవకాశాలుంటాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి ఐటీ రంగంలో ఐదు లక్షల ఉద్యోగాలను కల్పించామన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా 16 లక్షలపైచిలుకు ఉద్యోగాలు సృష్టించినట్లు వెల్లడించారు.

95 శాతం ఉద్యోగాలు స్థానికులకు కల్పించేందుకు సీఎం కేసీఆర్ కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చారని చెప్పారు. త్వరలోనే టాస్క్‌లో ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మత్స్య, టెక్స్‌టైల్, ఫుడ్ పరిశ్రమ రంగాల్లో ఉద్యోగావకాశాలుంటాయని పేర్కొన్నారు. టాస్క్ శిక్షణను సద్వినియోగం చేసుకొని, జీవితంలో ఉన్నతంగా ఎదుగాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఎగువ మానేరు జలాశయాన్ని పరిశీలించిన మంత్రి కే తారక రామారావు

-జలాశయం అందాలకు మంత్రి ఫిదా

-అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులకు సూచన

-సందర్శకులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-మంత్రి కే తారక రామారావు

రాజన్న సిరిసిల్ల, జులై 14 (నేటినిజం ప్రతినిధి): పాల్వంచ వాగు, కుడెల్లి వాగుల వరద ప్రవాహంతో జలకళ సంతరించుకున్న ఎగువ మానేరు జలాశయం వద్ద రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కే తారక రామారావు సూచించారు.

గురువారం గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామ శివారులోని ఎగువ మానేరు జలాశయాన్ని పరిశీలించారు.ఎగువ మానేరు జలాశయ అందాలను కొంత సేపు తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎగువ మానేరు మత్తడి పోస్తున్న దృష్ట్యా సందర్శకుల తాకిడి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా యంత్రాంగం తరపున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు జలాశయం వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జలాశయాన్ని చూడడానికి వచ్చే సందర్శకులు కూడా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

రాబోయే 5గంటల్లో ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలు..!

హైదరాబాద్, జులై 14: రాబోయే ఐదుగంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఎనిమిది జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలో అతిభారీ వర్షాలు కురుస్తాయని చెప్పిన వాతావరణశాఖ.. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరో వైపు రాష్ట్రవ్యాప్తంగా రాబోయే ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కరీంనగర్, నిజామాబాద్, నిర్మల్‌లో మోస్తరు వర్షాలు కురిశాయి.

మహంకాళి ఆలయంలో మంత్రి తలసాని వరుణ శాంతి యాగం

హైదరాబాద్, జులై 14:గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అతలాకుతలం అవుతోంది.

ఓవైపు ప్రాజెక్టులు నిండిపోయి, వరదలు వస్తున్నాయి. ఇంకా వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది కూడా. ఈనేపథ్యంలో వరుణుడు శాంతించా లంటూ తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యం లో యాగం నిర్వహించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. "గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు వరుణ దేవుడు శాంతించి వానలు తగ్గాలని సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో నిర్వహించిన వరుణ శాంతి యాగంలో పాల్గొనడం జరిగింది" అని ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు యాగం దృశ్యాలను, ఆలయంలో పూజలు ఫొటోలను తలసాని పోస్టు చేశారు.

చరిత్రలో నేటినిజం



(జులై 15 కే.యల్.రావు జయంతి..) -రాధశ్రీ

సెల్: 9494481210

యూకె ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్..?

భారతీయ సంతతికి చెందిన 42-ఏండ్ల మాజీ యూకె ఎక్స్‌చెక్కర్ చాన్సిలర్, దేశ మాజీ ఆర్థికశాఖ మంత్రి రిషి సునక్ బ్రిటన్ ప్రధానమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టడానికి అత్యంత చేరువలో ఉన్నారనే వార్తలు భారతీయులను ఆనంద సాగరంలో ముంచెత్తుతున్నాయి. రెండు శతాబ్దాలకు పైగా భారత్‌ను వలసపాలన వలలో బంధించి, దేశ ఆస్తులను కొల్లగొట్టిన ఆంగ్లేయుల దేశమైన యూకె పాలన పగ్గాలు చేపట్టడానికి భారత సంతతికి చెందిన రిషి సునక్ చేరువలో ఉండడం ఓ అద్భుత సంతోష సందర్భమే. బోరిస్ జాన్సన్ రాజీనామా అనంతరం జరుగుతున్న పరిణామాల్లో కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగానే కాకుండా యూకె ప్రధానిగా ఎన్నికల బరిలో ఉన్న పలు ఆశావహుల కన్న ముందంజలో రిషి సునక్ ఉన్నారు.

పలు కుంభకోణాలు, ఆరోపణల నడుమ బోరిస్ జాన్సన్ ప్రధాని పదవి నుంచి తప్పుకోవలసి రావడం మనకు తెలుసు. పార్టీలో రిషి సునక్(88 ఓట్లు)కు పోటీదారులుగా 8 మంది నిలిచినప్పటికీ గట్టి పోటీదారులుగా మాజీ ట్రేడ్ మినిస్టర్ పెన్నీ మోర్డాంట్(67), మాజీ విదేశీశాఖ మంత్రి లిజ్ ట్రస్ క్లాష్(50)లు నిలుస్తున్నారు. మలి దశ పార్టీ ఎన్నికల్లో 358 మంది కన్జర్వేటివ్ పార్టీ యంపీలు అధిక మద్దతు పొందిన ఇద్దరు అభ్యర్థులను నిర్ణయించనున్నారు. ఫైనల్‌గా మిగిలిన ఇద్దరు అభ్యర్థుల్లో ఒక్కరిని నిర్ణయించడానికి దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 2,00,000 మంది కన్జర్వేటివ్ పార్టీ సభ్యులు ఓటింగులో పాల్గొంటారు. కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా ఎన్నికైన అభ్యర్థినే ప్రధానమంత్రిగా 05 సెప్టెంబర్ 2022న పార్టీ ప్రకటించడం జరుగుతుంది.

రిషి సునక్ వ్యక్తిగత జీవితం:

సౌథాంప్టన్, యూకెలో భారతీయ పంజాబీ తల్లితండ్రులు యశ్వీర్, ఉషా సునక్ దంపతులకు 12 మే 1980న జన్మించిన రిషి సునక్ పాఠశాల విద్యను విన్‌చెస్టర్ కాలేజీలో, 2001లో డిగ్రీ (ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనమిక్స్)ని లింకన్ కాలేజీ, ఆక్సఫర్డ్‌లో పూర్తి చేశారు. విద్యార్థిగా సెలవుల్లో హోటల్ వేయిటర్‌గా కూడా పని చేసిన రిషి 2006లో ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్ పొంది స్టాన్ఫర్డ్ యూనివర్సిటీలో యంబిఏ పట్టా పొందారు. 2009లో ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కూతురు తన సహచర స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ విద్యార్థిని అక్షత మూర్తిని వివాహం చేసుకున్నారు.

ఉద్యోగ, వ్యాపారాలు:

2001-04 మధ్య బ్యాంక్ కన్సల్‌టెంట్‌గా, ఫండ్ మెనేజర్‌గా ఉద్యోగాలు చేసిన అనంతరం చిల్డ్రన్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ మేనేజ్‌మెంట్ కంపెనీలో పార్ట్‌నర్‌గా చేరారు. ఈ వ్యాపారంలో తృప్తి చెందని రిషి తన మిత్రులతో కలిసి హెడ్జ్ ఫండ్ స్థాపించి లాభాల బాట పట్టించారు. తన మామగారైన ఇన్ఫోసిస్ యన్ ఆర్ నారాయణ మూర్తికి చెందిన కటామరన్ వెంచర్స్ కంపెనీకి డైరెక్టర్‌గా సేవలందించారు. హిందు మతస్థుడైన రిషి సునక్ భగవద్గీత సాక్షిగా పదవీ ప్రమాణం చేశారు. యూకె అత్యంత సంపన్నుల జాబితాలో 222వ స్థానంలో నిలిచిన రిషి సునక్ వ్యక్తిగతంగా ఆల్కహాల్ సేవనానికి దూరంగా ఆద్మవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

రాజకీయ జీవితం:

2014లో కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థిగా యార్క్స్, రిచిమండ్ స్థానం నుంచి ఎంపిక కాబడిన రిషి, 2015 యూకె సాధారణ ఎన్నికల్లో యంపీగా గెలుపొంది 2017 వరకు 'పర్యావరణం, ఆహారం, గ్రామీణ వ్యవహారాల కమిటీ' సభ్యుడిగా పని చేశారు. 2017 సాధారణ ఎన్నికల్లో మరోసారి భారీ మెజారిటీతో యంపీగా గెలిచి 2018-19 కాలంలో 'పార్లమెంటరీ అండర్ సెక్రటరీ'గా సేవలందించారు. 2019లో 'ట్రెజరీ చీఫ్ సెక్రటరీ'గా నియమించబడ్డారు. 2019 ఎన్నికల్లో యంపీగా తిరిగి ఎంపికైన సునక్ రిషి 2020-2022 మధ్య 'యూకె ఎక్సచెక్కర్ చాన్సిలర్'గా కొనసాగారు.

ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్ట్, వ్యాపారి, రాజకీయ నాయకుడైన రిషి సునక్ నేడు గ్రేట్‌బ్రిటన్ ప్రధానమంత్రి రేస్‌లో ముందుండి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రస్తుతం యూకె ఎదుర్కొంటున్న సమస్యల్లో పెరిగిన ద్రవ్యోల్బణం, తరిగిన నిధులు, పెరిగిన అప్పులు, కుంటుపడిన అభివృద్ధి, ఆర్థిక లోటు లాంటివని ప్రధానంగా గుర్తించబడినవి. ఉన్నత వ్యక్తిత్వం, అత్యుత్తమ నైతికత, ఆర్థిక వ్యవహారాల్లో లోతైన ప్రతిభ కలిగిన సునక్ రిషి యూకె ప్రధానమంత్రిగా ఎన్నికై తన ప్రతిభను చాటుతూ, బ్రిటన్‌తో పాటు ప్రపంచ మానవాళి శాంతి, శ్రేయస్సులకు ఊతం ఇవ్వాలని కోరుకుందాం.

ఆల్ ది బెస్ట్ రిషి సునక్. ఇండియన్స్ ఆర్ ప్రౌడ్ ఆఫ్ యు అండ్ యువర్ పాపులర్ పర్సనాలిటీ.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కూలిన బ్రిడ్జ్.. రాకపోకలకు అంతరాయం

ఆదిలాబాద్ జులై 14: గాదిగూడా మండలం లోని లోకారి నుంచి ఉమిరికి వెళ్ళే బుల్లికస, రూమన్ కస సమీపంలో ఉన్న బ్రిడ్జ్ భారీ వర్షానికి కూలి కూలిపోయింది. బ్రిడ్జ్ వైపు ఎవరు వెళ్లవద్దని అధికారులు గ్రామస్తులకు సూచించారు. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి మరమ్మతు చర్యలు చేప్పట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోడ్లు ధ్వంసం..

గాదిగూడా మండలం లోని ధాబా బి గ్రామ పంచాయతీలోని పౌనూర్ లో దిగూడా వెళ్ళే రోడ్డు వర్షానికి అధ్వాసంగా మారింది. రోడ్లపైకి వెళ్లాలంటేనే భయం వేస్తోందని, పూర్తిగా గుంతలమయంగా మారాయని గ్రామస్తులు అంటున్నారు. అధికారులు

హాట్సాఫ్ పెద్దపల్లి పోలీస్..

కరీంనగర్, జులై 14:ఓవైపు కుండపోత.. మరోవైపు హోరు గాలి.. ఇంకోవైపు రాజీవ్ రహదారి నుంచి పొంగి పొర్లుతున్న వరద నీరు.. వాటిని తొలగించి దారి ఇస్తేనే గమ్యానికి చేరే ప్రయాణికులు.. ఇలాంటి సమయంలో రక్షక భటులం మేమున్నామంటూ రోడ్డుపైకి వచ్చారు.. పాదరక్షలు ఉన్నా వేసుకోలేని పరిస్థితి.. ఇలాంటి సమయంలో రహదారి పైకి వచ్చి దారిని క్లియర్ చేసి వాహనాలను పంపించి ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుస్తున్నారు పెద్దపల్లి పోలీసులు.. విశ్రాంతి లేకుండా రాత్రింబవళ్లు రోడ్డుపైనే ఉండి ప్రయాణికుల సేవలో పరితపిస్తూ అందరికి చేత ప్రశంసలందుకుంటున్నారు.. అసలే రాజీవ్ రహదారి.. వేలాది వాహనాలు వస్తూ పోతుంటాయి.. అత్యవసర సేవలకు సంబంధించిన సరుకులు, మందులు, అత్యవసర చికిత్స కోసం వ్యాధి గ్రస్తులను తీసుకెళ్లే అంబులెన్స్‌లు.. ఇలా ఎన్నో వాహనాలు ఈ రహదారిపై నుంచే వెళ్తుంటాయి. మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లే రాజీవ్ రహదారిపై గత ఏడు రోజులుగా భారీ వర్షాల వల్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ఓవైపు రహదారి మొత్తం నీటితో మునిగిపోగా, మరోవైపు నుంచి వాహనాలను మళ్లించి రెండు వైపులా వాహనాలను సురక్షితంగా వరద నీటిలో చిక్కుకోకుండా పంపించే పనిలో 24 గంటలపాటు పోలీసులు శ్రమిస్తున్నారు.

రాత్రింబవళ్లు కుండపోత వర్షంలో వరద నీటిలో విధులు నిర్వర్తిస్తూ ప్రయాణికులు క్షేమంగా వెళ్లేలా దగ్గరుండి సేవలందిస్తున్నారు. భారీ వర్షానికి తడిసి ముద్దయి జ్వరాల బారిన పడినా ప్రజలు ఇబ్బందుల్లో పడకుండా ఉండేందుకు విధుల్లో నిమగ్నమయ్యారు. రంగంపల్లితోపాటు గర్రెపల్లి, దుబ్బపల్లి వద్ద సబ్ డివిజన్ పోలీసులు పహరా కాస్తున్నారు. వరద అధికంగా ఉన్న సమయంలో భారీ వాహనాలను మాత్రమే అనుమతిస్తూ కొద్దిగా తగ్గుముఖం పడితే ఇతర వాహనాలకు సైతం ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో సీఐలు ప్రదీప్‌కుమార్, అనిల్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రాజేశ్, ఉపేందర్, మహేందర్, వెంకటకృష్ణ, శ్రీనివాస్,మౌనిక,శివాని, సహదేవ్‌సింగ్, రవీందర్ తొపాటు సివిల్, డిస్ట్రిక్ట్ గార్డ్ పోలీసులు 24 గంటలపాటు శ్రమిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి ఎలాంటి హానీ జరగకుండా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులపై ప్రయాణికులతోపాటు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. భారీ వర్షంలో విధులు నిర్వర్తించిన పోలీసులను రామగుండం సీపీ చంద్రశేఖర్‌రెడ్డి, డీసీపీ అఖిల్ మహజన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు అభినందించారు.

పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

ఖమ్మం, జులై 14 (నేటి నిజం ప్రతినిధి) :గురుపౌర్ణమి పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని పలు శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో ఆయ కమిటీల అధ్వర్యంలో భక్తులకు ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ బాబాను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.

గోల్లగుడెం రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ సమర్థ సద్గురు సాయినాథ మందిరం, మమిళ్ళగూడెం షిరిడిసాయి బాబా ఆలయం, సారథి నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు ఆలయ కమిటీ, భక్త బృందం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ వలరాజ్, బుడిగం శ్రీనివాస్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, నాయకులు ఆర్జేసీ కృష్ణ, తోట రామారావు, వున్నారు.

జన్యుపరమైన వ్యాధుల భారాన్ని తగ్గించటంపై మరింత దృష్టి సారించాలి - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, జులై 14: తలసీమియా, సికిల్ సెల్ అనీమియా వంటి జన్యుపరమైన వ్యాధులను నివారించడంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని గౌరవ భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. ఈ వ్యాధుల భారం విపరీతంగా పెరిగిపోతున్నందున వీటిపై ప్రత్యేకమైన దృష్టి సారించాలన్నారు. అవగాహనలేమి కారణంగానే ఇలాంటి వ్యాధులు పెరుగుతున్నందున సమాజంలో వీటి విషయంలో చైతన్యం తీసుకురావలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్ లోని తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్‌సీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండో రక్తమార్పిడి కేంద్రాన్ని ఉపరాష్ట్రపతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్యుపరమైన వ్యాధులకు అవసరమైన వైద్యం చేసే విషయంలో ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరింత సహకారాన్ని అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.

తలసీమియా, సికిల్ సెల్ అనీమియా మొదలైన జన్యుపరమైన వ్యాధులకు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లేదా తరచుగా రక్తమార్పిడి చేసుకోవడం వంటివి మాత్రమే ప్రత్యామ్నాయాలుగా ఉన్నాయని, వీటికయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉందని ఉపరాష్ట్రపతి అన్నారు. ఇలాంటి వాటిలో ఖర్చు తగ్గడంతోపాటు నాణ్యమైన సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా విస్తృతమైన పరిశోధనలు జరగాల్సిన అవసరాన్నీ ఆయన ప్రస్తావించారు.

భారతదేశంలో ఏటా 10-15వేల మంది తలసీమియాతో బాధపడుతున్న పిల్లలు జన్మిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ.. ఈ సమస్యలను ఆరంభంలోనే గుర్తించి అవసరమైన చికిత్సను అందించేందుకు కృషిజరగాలన్నారు. ఇందుకోసం వైద్యరంగంలో అనుసంధానమైన భాగస్వామ్య పక్షాలతోపాటు వైద్యులు, టీచర్లు, వివిధ రంగాల ప్రముఖులు, సామాజికవేత్తలు, మీడియా తమ పాత్రను పోషించాలని, సమాజంలో అవగాహన పెంచాలని ఉపరాష్ట్రపతి సూచించారు.

ఈ దిశగా టీఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కృషిని ఉపరాష్ట్రపతి అభినందించారు. ప్రధాన పట్టణాలతోపాటు రెండోతరగతి పట్టణాల్లోనూ ఈ వ్యాధులకు అవసరమైన చికిత్స కేంద్రాలను ఏర్పాటుచేయడంలో ప్రైవేటురంగం ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని ఆయన సూచించారు.

జన్యుపరమైన వ్యాధుల కారణంగా ఆయా కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని, మరీ ముఖ్యంగా సికిల్ సెల్ అనీమియా వ్యాధి గిరిజనుల్లో ఎక్కువగా కనబడుతోందని ఉపరాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగానే వీటిని గుర్తించడం, వ్యాధిగ్రస్తులకు సరైన కౌన్సెలింగ్ చేయడం, ఒకేరకమైన జన్యునిర్మాణం ఉన్నవారు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉండేలా చైతన్యపరచడం, తదితర అంశాలపై సమాజంలో చైతన్యం కల్పించాలన్నారు. ఈ దిశగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్తమార్పిడి చేసుకోవాల్సిన నేపథ్యంలో, యువత రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఉపరాష్ట్రపతి సూచించారు.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం వైద్యరంగంలో సమయానుగుణంగా ప్రగతి కనబరుస్తోందని ఆయన అన్నారు. అయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలకు సంపూర్ణ పరిష్కారాన్ని కనుగొనలేకపోయామని, అందరికీ అందుబాటులో వైద్యసేవలు అందించడం, ఇందుకోసం సరైన మానవ వనరుల కల్పన వంటివాటిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య వసతుల కల్పనకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్మాన్ భారత్' పథకం ద్వారా తనవంతు ప్రయత్నం చేస్తోందని ఇందుకు ప్రైవేటు రంగం, స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ అగర్వాల్, ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్నవల్లి, చీఫ్ మెడికల్ రీసెర్చ్ ఆఫీసర్ డ్. సుమన్ జైన్ సహా పలువురు తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న వరదల ఉధృతిని పరిశీలించిన మంత్రి పువ్వాడ..

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- పునరావాస కేంద్రాల్లో బాధితులతో మాట్లాడి ధైర్యం కల్పించిన మంత్రి
- తక్షణ సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉంచిన హెలికాప్టర్
- భద్రాచలంలోని ఉంటానని విలేకరుల సమావేశంలో వివరించిన మంత్రి

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 14 (నేటి నిజం ప్రతినిధి) : ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గొదావరి ఉధృతి పెరుగుతున్న తరుణంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశించారు.

భద్రాచలంలో గొదావరి బ్రిడ్జి పై నుండి వరద ఉద్రుతినీ పరిశీలించారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ లో గల వరద ముంపు బాధితుల పునరావాస కేంద్రాలను పరిశీలించి వారికి ధైర్యం కల్పించారు.

అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లడుతూ..

ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

వరద ఉధృతి తీవ్రస్థాయిలో ఉంటే తక్షణ సహాయ చర్యల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ ను ఏర్పాటు చేసిందని, ఐటీడీఏ, ఐటీసీ లో హెలిప్యాడ్ సిద్ధం చేశామన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు సహాయక చర్యల కోసం పోలీస్ యంత్రాంగంతో పాటు సిఆర్ పిఎఫ్ , ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది అదనపు బలగాలతో సిద్ధంగా చేశామన్నారు.

ఇతర ప్రాంతాల ప్రజలు బయటకు రాకుండా ఎక్కడి వారు అక్కడే ఉండాలని, అనవసరంగా బయటకు రాకుండా ఉండాలన్నారు.సాహసకృత్యాలు చేయడం, చేపల వేటకు వెళ్ళడం, అకారణంగా రోడ్లపైకి రావడం సరికాదని సూచించారు. ఎక్కడి వారు అక్కడే ఉండాలని కోరారు.

గోదావరికి ఎగువ నుండి వస్తున్న భారీ వరదలు, వర్షాలకు పొంగి పొర్లుతున్న వాగులు వంకలతో

ప్రాజెక్టులన్ని జలమయమైనాయని, దీనితో దిగువ ప్రాంతానికి వస్తున్న వరదల వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నదని అన్నారు.

భద్రాచలం వద్ద గోదావరి 66 అడుగులకు వచ్చే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ ని ఆదేశించారు.

లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించామని అన్నారు.

వరదలు పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చే వరకు భద్రాచలంలో మకాం వేసి ఎప్పటికపుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామన్నారు.

ముంపు మండలాల్లో ఆయా ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అధికారులు, సిబ్బంది, పోలీస్ ఇతర ప్రత్యేక అధికారులను నియమించామన్నారు.

గత అనుభవాల దృశ్య వరదలపై మాకు అంచనా ఉందని, ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే వ్యూహంతో ఉన్నామని, అధికారులు అన్ని గ్రామాల్లో సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రజలు సంయమనం పాటించి ఎక్కడి వారు అక్కడే ఉండాలన్నారు.

ప్రజల అవసరాల కోసం 24 గంటలు పని చేయువిదంగా కలెక్టరేట్, ఐటిడిఎ, సబ్ కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రజలు అధికారులకు సహకరిస్తూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని మంత్రి పువ్వాడ సూచించారు.

జిల్లా యంత్రాంగం, ప్రజలు, వరదలు వర్షాల వల్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ప్రసవ రోజులు దగ్గరగా ఉన్న గర్భిణి మహిళలను ఆసుపత్రులకు తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటీడీఏ పిఓ గౌతమ్, సిఈ ఇరిగేషన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర రెడ్డి, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, అధికారులు ఉన్నారు.

సంధానాన్ని సమకూర్చడానికి మరియు రాక పోకలలో మెరుగుదలను తీసుకురావడానికి ఉద్దేశించిన తరంగా హిల్-అంబాజీ-ఆబూ రోడ్డు అనే ఒక కొత్త రైలుమార్గానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, జులై 14: రైల్ వేల మంత్రిత్వ శాఖ ద్వారా 2798.16 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో తరంగా హిల్-అంబాజీ-ఆబూ రోడ్ అనే ఒక కొత్త రైలు మార్గం నిర్మాణాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ సంఘం (సిసిఇఎ) ఆమోదాన్ని తెలిపింది.కొత్త రైలు మార్గం మొత్తం పొడవు 116.65 కిలో మీటర్ లు ఉంటుంది. ఈ ప్రాజెక్టు 2026-27 కల్లా పూర్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ కాలం లో ఇంచుమించు 40 లక్షల పని దినాల మేర ప్రత్యక్ష ఉపాధి ని కల్పించనుంది.

ఈ ప్రాజెక్టు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఒక న్యూ ఇండియా దార్శనికత కు అనుగుణం గా, కనెక్టివిటీ ని వృద్ధి చెందించడం తో పాటుగా రాక పోకల లో మెరుగుదల కు చోటివ్వడం ద్వారా ఆ ప్రాంతం యొక్క సమగ్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధి కి దోహదం చేయనుంది.అంబాజీ ఒక ప్రఖ్యాత తీర్థయాత్ర స్థలం గా ఉంది. భారతదేశం లోని 51 శక్తి పీఠాల లో ఒక శక్తి పీఠం గా ఉంది. ప్రతి సంతవ్సరం గుజరాత్ తో పాటు దేశం లోని ఇతర ప్రాంతాల నుంచే కాక విదేశాల నుంచి కూడా లక్షల కొద్దీ భక్తులను ఈ శక్తిపీఠం ఆకర్షిస్తోంది. ఈ మార్గం నిర్మాణం పూర్తి అయితే గనక ఈ విధమైన లక్షల కొద్దీ భక్త జనాని కి యాత్ర సులభతరం అవుతుంది. దీనికి తోడు, తరంగా హిల్ లో (24 మంది పవిత్ర జైన తీర్థంకరుల లో ఒకరైన) అజిత్ నాథ్ జైన్ మందిరం వెలసి ఉంది. దీనిని సందర్శించే భక్తులు కూడాను ఈ కనెక్టివిటీ ద్వారా చాలా ప్రయోజనాన్ని పొందగలుగుతారు. తరంగా హిల్--ఆబూ రోడ్ నడుమ ఏర్పడే కొత్త రైలు మార్గం ఈ రెండు ప్రముఖ ధార్మిక స్థలాల ను రైల్ వే యొక్క ప్రధాన నెట్ వర్క్ తో జోడించనుంది.ఈ రైలు మార్గం వ్యావసాయిక ఉత్పాదన ల మరియు స్థానిక ఉత్పాదన లను త్వరిత గతి న తీసుకు రావడం, తీసుకు పోవడానికి తోడ్పాటు ను అందించనుంది; అలాగే గుజరాత్ మరియు రాజస్థాన్ రాష్ట్రాల లోపల, దేశం లోని ఇతర ప్రాంతాల లో సైతం ప్రజల కు మెరుగైన రాకపోకలను కూడా అందించ గలుగుతుంది. ఈ ప్రాజెక్టు ప్రస్తుత అహమదాబాద్-ఆబూ రోడ్ రైల్ వే లైను కు ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని కూడా అందిస్తుంది.ప్రతిపాదిత డబ్లింగ్ పంక్తిబద్ధత రాజస్థాన్ లోని సిరోహీ జిల్లా మరియు గుజరాత్ లోని బనాస్ కాంఠా, ఇంకా మెహ్ సాణా జిల్లా ల గుండా సాగుతుంది. కొత్త రైలు మార్గం నిర్మాణం పెట్టుబడుల ను ఆకర్షించడం తో పాటు గా ఆ ప్రాంతం లో సమగ్రమైనటువంటి సామాజిక, ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడగలదు.

తిరుమలలో భక్తుల రద్దీ.. శ్రీవారి దర్శనానికి 13 గంటల సమయం

తిరుమల, జులై 14: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రీవారి సర్వదర్శనానికి అన్ని అన్ని కంపార్టుమెంట్లలో భక్తులు వేచిఉన్నారు. సర్వదర్శనానికి 13 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న శ్రీవారిని 71,289 మంది భక్తులు దర్శించుకోగా 33,210 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.71 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

శ్రీశైలం జలాశయానికి 1.05 లక్షల వరద - పోటెత్తుతున్న కృష్ణమ్మ

అమరావతి, జులై 14: పశ్చిమ కనుమల్లోని కర్ణాటక. మహారాష్ట్ర పరిధిలో విస్తారంగా వర్షాలు కురవడంతో శ్రీశైల జలాశయంకి వరద నీరు పోటెత్తుతుంది. ముఖ్యంగా అలమట్టి,నారాయణపూర్, బీమా నుంచి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది. దీంతో తెలంగాణలోని జూరాల నుంచి సుమారు లక్షక్యూసెక్కులకు పైగా శ్రీశైలజలాశయం కు వరద ప్రవాహం సాగుతుంది. గురువారం ఉదయం అందిన సమాచారం మేరకు జూరాల నుంచి 1.5 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, శ్రీశైల జలాశయం కు 88980 క్యూసెక్కుల నీటి ప్రవాహం చేరుతుంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను, వరద ప్రవాహంతో 828.80 అడుగులకు చేరుకుంది. శ్రీశైలంలో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిల గాను ప్రస్తుతం 48. 3290 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. అంటే ఒక్క రోజులో రెండు టీఎంసీల నీళ్లు పెరగడం గమనార్హం.

మలప్రభ, గట ప్రభ, తుంగభద్ర వంటి ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కృష్ణా నదికి ఉపనదిగా ఉన్న తుంగభద్రకు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల మూలంగా జలకళ ఉట్టిపడుతుంది. తుంగభద్ర పూర్తిస్థాయి నీటి మట్టం 1633 అడుగులకు గాను, ప్రస్తుతం 1631.24 అడుగులుగా ఉంది. ఇక జలాశయానికి ఇన్ ఫ్లో లక్ష 14వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతుంది. దీంతో జలాశయంలో 105 టీఎంసీల నిల్వలకు, ప్రస్తుతం 98.804 టిఎంసిల నీరు నిల్వ ఉండడం విశేషం. ఇదే క్రమంలో తుంగభద్ర జలాశయం నుంచి లక్ష 5వేల 248 క్యూసెక్కుల నీరు మొత్తం 30 గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతుంది. వీటితోపాటు తుంగభద్ర కింద ఉన్న ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి ఇతర కాలువలకు నీరు విడుదలవుతుంది. విడుదలైన నీరు నేటి మధ్యాహ్నం, సాయంత్రం లోగా సుంకేసుల బ్యారేజ్ కు చేరే అవకాశం ఉంది.

ఎర్రచందనం స్మగ్లర్స్ అరెస్ట్-ఎర్రచందనం దుంగలు-కారు స్వాధీనం చేసుకున్న పోలీసులు

కడప ,జులై14: గోపవరం మండలంలోని బ్రాహ్మణ పల్లె అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ క

తిరుపతి టౌన్ బ్యాంక్‌లో పారదర్శక పాలన : ఎమ్మెల్యే భూమన

తిరుపతి, జులై 14: తిరుపతి టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి, గెలిపించాలని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అభ్యర్థించారు. స్థానిక పెద్దకాపు వీధి,చిన్న కాపు వీధి, కాగితాల వీధి ప్రాంతాల్లో ఈ ఉదయం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈనెల 20వతేదీ జరగనున్న టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే ఖాతాదారులకు మెరుగైన సేవలు అందుతాయని భరోసా ఇచ్చారు. అవినీతికి అవకాశం లేకుండా పారదర్శక పాలన అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అభ్యర్థులు కేతం జయ చంద్రారెడ్డి, రేమాల బ్రహ్మానందరెడ్డి, అనిల్ రాయల్, కాశీం, అమర నాద రెడ్డి, మాకం చంద్రయ్య, వాసు దేవ యాదవ్, పోలిరెడ్డి నాగిరెడ్డి, మబ్బు నాథముని రెడ్డి, వెంకటేష్ రాయల్, వేమూరి జ్యోతి ప్రకాష్, సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి భోజనమే ఆరోగ్యానికి రక్ష.. రోడ్ సైడ్ ఫుడ్ డేంజర్ అంటున్న డబ్ల్యూహెచ్ వో

హైదరాబాద్, జులై 14: ఇంటి భోజనమే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని డబ్ల్యూ హెచ్‌వో (ప్రపంచ ఆరోగ్య సంస్థ) స్పష్టం చేస్తోంది. బయట దొరికే రకరకాల ఆహారాన్ని అరగిస్తే మంచం పట్టక తప్పదని హెచ్చరిస్తోంది. ఆరు బయట దొరికే ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్, ఇతర ఆహార పదర్థాలు ఎంత ఖరీదువైనా ఖర్చుకు వెనకాడకుండా వెచ్చించి తింటే ఒళ్లు గుల్లగా మారడం ఖాయమని తేల్చి చెబుతోంది. ఇంటి భోజనాన్ని కాదని బయట ఫుడ్ తినే ప్రతి 10 మందిలో కచ్చితంగా ఒక్కరైనా తీవ్ర అనారోగ్యం బారిన పడాల్సి వస్తోందని డబ్ల్యూహెచ్‌వో పలు దేశాల్లో నిర్వహించిన తాజా సర్వే స్పష్టం చేస్తోంది. కలుషితమైన, అనారోగ్యకరమైన ఆహారం తినడం మూలాన ఫుడ్ పాయిజినింగ్ అయి ఏటా ప్రపంచ వ్యాప్తంగా 4లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. ఇందులో 40శాతం మంది 5ఏళ్లలోపే చిన్నారులే ఉంటుండడం గమనార్హం. ప్రపంచంలోని ప్రతి ముగ్గురిలో ఒకరు ఎక్కువగా బయట వీధుల్లో, మార్కెట్లలో దొరికే ఆహారాన్ని భుజిస్తున్నారు. రెస్టారెంట్లు, ప్రముఖ హోటళ్లలో ఆహారాన్ని రుచి కోసం 5 డిగ్రీ ల కంటే తక్కువ ఉష్ణోగ్రతతో కూడిన మంటపై సిద్ధం చేస్తుండడం, వేపుళ్లు, ఫ్రై చేసిన ఆహారాన్ని ఇష్టపడే వారి కోసం 60 డిగ్రీల ఉష్ణోగ్రత కంటే అధికంగా ఉండే మంటపై సిద్ధం చేస్తున్నట్లు డబ్ల్యూహెచ్‌వో సర్వేలో తేలింది. ఫలితంగా ఆహారంలో ఉండాల్సిన సూక్ష్మ పోషకాలు పూర్తిగా తొలగిపోవడం లేదా తక్కువ మోతాదుకు పడిపో తున్నాయి.

బయట హోటళ్లు, రెస్టారెంట్లలోని ఆహార నాణ్యతను ఫుడ్ థెర్మోమీటర్‌తో తనిఖీలు చేయాలని ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులకు డబ్ల్యూహెచ్‌వో సూచించింది. కలుషిత, నాణ్య తలేని, అనారోగ్యకర ఆహారాన్ని భుజిస్తున్న కారణంగా ప్రపంచంలోని 149 మిలి యన్ల చిన్నారులు పోషకాహార లోపంతో బాధప డుతున్నారు. ఈ పరిణామం చిన్నారులు వయసుకు తగినంత బరువు, ఎదు గుదల లేక పోవడానికి కారణమవుతోంది. జంక్ ఫుడ్, కలు షిత, నాణ్యతలేని ఆహారం తీసుకోవడం ద్వారా దాదాపు 45మిలియన్ల చిన్నారులు వయసుకు తగిన బరువు ఉండడం లేదు.

మోసపూరితంగా ఐటిసిని ఉపయోగించుకుని, రూ. 52.04 కోట్ల జిఎస్టీని ఎగవేసిన ఒక వ్యక్తిని అరెస్టు చేసిన గురుగ్రాం డిజిసిఐ

న్యూఢిల్లీ, జులై 14: సరుకులు లేని ఇన్ వాయిస్‌ల తోడ్పాటుతో ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఉత్పాదక పన్ను రుణం)ను ఉపయోగించుకున్నందుకు జిఎస్‌టి చట్టంలోని ప్రొవిజన్ల కింద డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ)కు చెందిన గురుగ్రాం జోనల్ యూనిట్ ఒక వ్యక్తిని అరెస్టు చేసింది.

ఇన్‌వాయిస్ లో పేర్కొన్న వస్తువులను సరఫరా చేయకుండానే నకిలీ బోగస్ ఐటిసీలను ఉపయోగించడం డ జారీ చేయడంలో ఉత్తర్ ప్రదేశ్ లోని ఘాజియాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బులంద్‌షహర్ రోడ్డు ఎస్- 1 డ ఎస్-15లో గల ఎం/ ఎస్ ఎకెఎస్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ నిమగ్నమై ఉన్నట్టు డిజిసిఐ గురుగ్రాం జోనల్ యూనిట్ అధికారులు ఇంటెలిజెన్స్‌ను పోగు చేశారు. అంతేకాకుండా, ఉనికిలో లేని వివిధ సంస్థల నుంచి అనర్హమైన ఐటిసిని పొందడంపై కార్యాలయం ఇప్పటికే దర్యాప్తు చేపట్టిన ఎం/ఎ స్ అభిషేక్ ఇండస్ట్రీస్ నుంచి ఒక నిర్దిష్ట సంవత్సరంలో భారీ కొనుగోళ్ళు చేసిన విషయాన్ని కనుగొన్నారు.

ధ్రువీకరణలు, ఆధారాలు, రికార్డు చేసిన స్టేట్‌మెంట్ల ఆధారంగా ఘాజియాబాద్‌లోని ఎం/ఎ స్ ఎకెఎస్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వస్తువులు లేకుండానే ఎం/ ఎస్ అభిషేక్ ఇండస్ట్రీస్ సహా పలు సంస్థల నుంచి వాస్తవంలో వస్తువుల సరఫరా లేకుండానే ఇన్‌వాయిస్‌లను తోడ్పాటుతో ఆమోదయోగ్యం కాని ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఉపయోగించుకోవడంలో నిమగ్నమై ఉందని బహిర్గతమైంది. ఎం/ ఎస్ ఎకెఎస్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఆమోదయోగ్యం కాని ఐటిసిని ప్రాథమికంగా ఉపయోగించుకున్న మొత్తం రూ. 52 కోట్లుగా తెలుస్తోంది.

ఈ క్రమంలోనే ఎం/ ఎస్ ఎకెఎస్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ డైరెక్టర్‌ను 06.07.2022న అరెస్టు చేయగా అతడిని 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు.



కార్టూనిస్ట్ శేఖర్
మెమోరియల్ అవార్డు-2022
ప్రదానోత్సవ సభ

అవార్డు గ్రహీత
శ్రీ సురేంద్ర
ప్రముఖ కార్టూనిస్టు

అధ్యక్షత:
డా.ఎస్.రఘు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉ.వి.వి.

ముఖ్య అతిథి
డా. కె.వి. రమణాచారి
సలహాదారులు, తెలంగాణ ప్రభుత్వం

శేఖర్ స్మారకోపన్యాసం:
డా. సీతారాం
కవి, విమర్శకులు

విశిష్ట అతిథులు:
శ్రీ జూలూరు గౌరీశంకర్
అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి
శ్రీ చలకాని వెంకట్ యాదవ్
బార్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ హైకోర్టు
శ్రీ శంకర్ పామర్తి
కార్టూనిస్టు, సాక్షి
శ్రీ కూరెళ్ల శ్రీనివాస్
చిత్రకారులు
శ్రీమతి చంద్రకళా శేఖర్

నిర్వహణ
శేఖర్ కుటుంబ సభ్యులు, మిత్రులు &
ఫోరం ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్

సమయం & వేదిక
17-07-2022, ఆదివారం
ఉదయం 10:30 గం.నుంచి
ప్రెస్ క్లబ్, సోమాజీగూడ
హైదరాబాద్

నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసీజీ) ఎగ్జిక్యూటివ్ కమిటీ 43వ సమావేశం

న్యూఢిల్లీ, జులై 14: నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా (ఎన్ఎంసీజీ) ఎగ్జిక్యూటివ్ కమిటీ 43వ సమావేశం ఎన్ఎంసీజీ డైరెక్టర్ జనరల్ శ్రీ జి. అశోక్ కుమార్ అధ్యక్షతన ఈరోజు ఇక్కడ జరిగింది. నూతన సాంకేతికతల ద్వారా పారిశ్రామిక మరియు మురుగునీటి కాలుష్య నివారణకు సంబంధించిన ప్రాజెక్టులు, అడవుల పెంపకం, కాళింది కుంజ్ ఘాట్ ల్యాండ్‌స్కేప్ అభివృద్ధి మొదలైనవాటికి సంబంధించి దాదాపు రూ. రూ. 38 కోట్లు విలువైన ప్రాజెక్టులకు ఈసీ మీటింగ్ ఆమోదం తెలిపింది.

'ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అటవీ కార్యక్రమాలు 2022-23' పేరుతో ఒక ప్రాజెక్ట్ రూ. 10.30 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదించబడింది. ఇందులో గంగా పరీవాహక రాష్ట్రాల్లో ప్లాంటేషన్, మెయింటెనెన్స్, కెపాసిటీ బిల్డింగ్ మరియు ట్రైనింగ్ అండ్ అవేర్‌నెస్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం అటవీ విస్తీర్ణం మెరుగుపరచడం, అటవీ వైవిధ్యం మరియు ఉత్పాదకతను పెంపొందించడం, జీవవైవిధ్య పరిరక్షణ మరియు స్థిరమైన భూమి మరియు పర్యావరణ వ్యవస్థ నిర్వహణ కోసం పర్యావరణ వ్యవస్థ సేవల మెరుగైన ప్రవాహం, స్థిరమైన జీవనోపాధి మరియు గంగా నది పరిరక్షణ కోసం ఉద్దేశించబడింది.కాళింది కుంజ్ ఘాట్ ల్యాండ్‌స్కేప్ అభివృద్ధికి కూడా 'సూత్రప్రాయంగా' ఆమోదం లభించింది. ఈ కార్యక్రమాన్ని పర్యావరణ అనుకూల సీటింగ్‌లు, చెత్త డబ్బాలు, షెడ్స్, ప్లాంటేషన్‌లు, ప్రజలు-నదుల అనుసంధానాన్ని సులభతరం చేసే లక్ష్యంతో రూపొందించారు.పారిశ్రామిక కాలుష్య నివారణ కోసం, 100 కెఎల్‌డి సామర్థ్యం గల ఎలక్ట్రో కెమికల్ టెక్నాలజీ ఆధారిత మాడ్యులర్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం మరియు ప్రారంభించడం కోసం సుమారు రూ. 77 లక్షలతో పైలట్ ప్రాజెక్ట్ రూపొందించబడుతుంది. మథురలోని కొన్ని వస్త్ర పరిశ్రమల నుండి విడుదలయ్యే నీటిని యమునా నదిలో కలవకుండా ఈ ప్రాజెక్ట్ శుద్ధి చేస్తుంది. పర్యావరణ అనుకూలమైన మరియు హరిత సాంకేతికతలను అనుసరించడం ద్వారా మురుగు నీటి విడుదలను (కాలుష్యం మరియు రసాయన భారం కూడా) తగ్గించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.రీసెర్చ్, స్టడీస్, పైలట్ డ ట్రైనింగ్, వర్క్‌షాప్, సెమినార్, పబ్లికేషన్ మొదలైన వాటి కింద మైక్రో-ఏరోబిక్ ప్రక్రియలతో ఇప్పటికే ఉన్న యూఏఎస్‌బి సిస్టమ్‌ను అప్‌గ్రేడేషన్/ఇంటిగ్రేషన్' పేరుతో మరో పైలట్ ప్రాజెక్ట్ రూ. 3 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదించబడింది. అప్-ఫ్లో వాయురహిత స్లడ్జ్ బ్లాంకెట్ (యూఏఎస్‌బి) ప్రక్రియను ఉపయోగించి మురుగునీటి శుద్ధి నుండి జీరో డిశ్చార్జ్ మరియు రిసోర్స్ రికవరీ కాన్సెప్ట్ ఈ అధ్యయనం లక్ష్యంగా పెట్టుకుంది. పైలట్ అధ్యయనం సాధ్యమైన ఫలితం ఏమిటంటే, పోషకాలను పునరుద్ధరించడం మరియు వ్యర్థ పదార్థాలతో బయోగ్యాస్ రూపంలో ఇంధనాన్ని తయారు చేయడం. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లా గౌరీ కుండ్ మరియు తిల్వారాలో మురుగునీటి కాలుష్య నివారణతో పాటు (200 కెఎల్‌డి+10కెఎల్‌డి+6కెఎల్‌డి+100కెఎల్‌డి) సామర్థ్యమున్న మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి కూడా రూ. 23.37 కోట్లు ఆమోదించబడ్డాయి.

జాతీయ ప్రయోజనాల పరిరక్షణలో అనధికార డైరెక్టర్లదే ముఖ్య పాత్ర!

న్యూఢిల్లీ, జులై 14: రక్షణ రంగంలో స్వావలంబనతో ఆత్మనిర్భర భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా, ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాలు సజావుగా అమలు జరిగేలా చూడాలని ప్రభుత్వ రంగ రక్షణ సంస్థల అనధికార డైరెక్టర్లకు (ఎన్.ఒ.డి.లకు) రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ పిలుపునిచ్చారు. 2022 జూలై 13న న్యూఢిల్లీలో జరిగిన ప్రభుత్వరంగ రక్షణ సంస్థల (డి.పి.ఎస్.యు.ల) చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ల (సి.ఎం.డి.ల), అనధికార డైరెక్టర్ల (ఎన్.ఒ.డి.ల) చర్చాగోష్ఠి కార్యక్రమంలో రాజనాథ్ సింగ్ ప్రసంగించారు. రక్షణ ఉత్పత్తుల శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి చర్చాగోష్ఠి కార్యక్రమం చేపట్టడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ మాట్లాడుతూ, స్వావలంబన అన్న లక్ష్యసాధనా ప్రక్రియకు సంబంధించి, దేశం ప్రస్తుతం పరివర్తనా దశలో ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలలుగన్న 'ఆత్మనిర్భర భారత్' లక్ష్యాన్ని సాధించాలంటే, క్రియాశీలకమైన రీతిలో, సమష్టి కృషి చాలా కీలకమని అన్నారు.

స్వావలంబన సాధనకోసం రక్షణ శాఖ చేపట్టిన పలు కార్యక్రమాలను గురించి రాజనాథ్ సింగ్ ప్రకటించారు. 2020వ సంవత్సరపు రక్షణ సేకరణ విధానం కింద రక్షణ పరికరాలు, వేదిక సమీకరణ ప్రక్రియను సరళీకరించిన విషయాన్ని, మార్గదర్శక సూత్రాల సడలింపును, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్.డి.ఐ.ల) పరిమితిని ఆటోమాటిక్ మార్గంలో అయితే 74 శాతానికి, ప్రభుత్వం ద్వారా అయితే వందశాతంవరకూ పెంచడాన్ని రాజనాథ్ సింగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. లైసెన్సుల జారీ ప్రక్రియ సరళీకరణ, రక్షణ ప్రతిభా కార్యక్రమాల్లో ఆవిష్కరణలకు ప్రోత్సాం, రక్షణ రంగంలో కృత్రిమ మేథో పరిజ్ఞాన వినియోగాన్ని పెంచడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. 2025 సంవత్సరానికల్లా రక్షణ ఉత్పత్తి లక్ష్యాన్ని 1.75లక్షల కోట్లుగా రక్షణ శాఖ నిర్దేశించినట్టు ఆయన చెప్పారు. ఇందులో రూ. 35,000కోట్ల మేర ఎగుమతులు ఉన్నాయన్నారు. లక్ష్య సాధనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, లక్ష్యంలో 70శాతం వరకూ సాధిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు వివిధ రంగాల్లో ప్రపంచంలోనే ఉత్తమ సంస్థలుగా స్థానం సంపాదించేలా కలసికట్టుగా కృషి చేయాలని సి.ఎం.డి.లకు, ఎన్.ఒ.డి.లకు రాజనాథ్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

అనధికాక డైరెక్టర్ల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోని రక్షణ సంస్థలకు, రక్షణ మంత్రిత్వ శాఖకు మధ్య ఒక వారధిలా పనిచేస్తుందని రక్షణమంత్రి అన్నారు. దీనితో ప్రభుత్వ రంగ కంపెనీల్లో కార్పొరేట్ తరహా పాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, అదే సమయంలో ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనులు అమలవుతాయని ఆయన అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ సంస్థల యాజమాన్య వ్యవస్థ పనిచేస్తోందా లేదా అన్నది పరిశీలించాలని అనధికార డైరెక్టర్ల వ్యవస్థకు రాజనాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగంలోని రక్షణసంస్థల ప్రయో జనాలను పరిరక్షించేందుకు పనిచేయాలని, నిర్మాణాత్మక విమర్శల ద్వారా నిర్ణాయక ప్రక్రియకు తగిన విలువలను జోడించాలని ఆయన కోరారు. ప్రభుత్వ రంగంలోని రక్షణ సంస్థల వ్యూహాన్ని, పనితీరును, సమస్యలను ఎదుర్కొనే వ్యూహాలను, వనరులను, కీలకమైన నియామకాలను, కార్పొరేట్ సామాజిక బాధ్యతలను, సుస్థిర అభివృద్ధిని, నిర్వహణా ప్రమాణాలను ఎన్.ఒ.డి.ల వ్యవస్థ నిశితంగా పరిశీలిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు తమ లక్ష్యాలను చేరుకోవడంలో ఎన్.ఒ.డి.ల వ్యవస్థ అందించిన సేవలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. విధాన నిర్ణయక వ్యవస్థకు సంబంధించి ప్రైవేటు రంగంలో అమలులో ఉన్న ఉత్తమైన విధానాలను మాత్రమే అమలు చేయాలని ఆయన ఎన్.ఒ.డి.లకు విజ్ఞప్తి చేశారు. మరింత విస్తృత స్థాయిలో పరిశోధనా, అభివృద్ధి కార్యకలాపాలు జరిగేలా ఎన్.ఒ.డి.లు రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించాలన్నారు. ఇటీవలి కాలంలో విశేష ప్రతిభా సామర్థ్యాలు కనబరిచిన రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలను ఆయన ప్రశంసించారు. ఎన్.ఒ.డి.లు అందించే సూచనలపై తగిన చర్యలు తీసుకోవాలని రక్షణ మంత్రి సి.ఎం.డి.లకు పిలుపునిచ్చారు.

రక్షణ శాఖ సహాయమంత్రి అజయ్ భట్ ముగింపు ప్రసంగం చేస్తూ, తగిన నైపుణ్యాలు, అనుభవం, ప్రైవేటు రంగంపై పరిజ్ఞానం కలిగిన ఎన్.ఒ.డి.ల ప్రతిభా సామర్థ్యాలను వినియోగించుకోవాలని ప్రభుత్వ రంగ రక్షణ సంస్థల సి.ఎం.డి.లకు పిలుపునిచ్చారు. ఎన్.ఒ.డి.లు కార్పొరేట్ నిర్వహణా వ్యవస్థకు తగిన ప్రోత్సాహం అందించి, డి.పి.ఎన్.యు.ల విశ్వసనీయతను, జవాబుదారీ తనాన్ని పెంపొందించాలని కోరారు. యాజమాన్య వ్యవస్థ ప్రయోజనాలకు, వాటాదార్లకు మధ్య సమతుల్యత సాధించాలని, నిర్ణయం తీసుకునే ప్రక్రియకు తగిన విధంగా దోహదపడాలని ఆయన ఎన్.ఒ.డి.లకు విజ్ఞప్తి చేశారు.రక్షణ శాఖ కార్యదర్శి డాక్టర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్.ఒ.డి. నిర్వహించాల్సిన పాత్ర, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను గురించి వివరించారు. స్వావలంబన సాధనకోసం ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు చేస్తున్న కృషికి ఎన్.ఒ.డి.లు తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో కూడిన అధునాతన సాంకేతికతను, పరికరాలను సాయుధ బలగాలకోసం రూపొందించేందుకు విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. తద్వారా ఎగుమతులను పెంచాలని అన్నారు. ఇందుకోసం పారిశ్రామిక రంగం, విద్యా సంస్థలు, స్టార్టప్ కంపెనీలతో సహకారాన్ని పెంపొందింప జేసే అంశంపై దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ప్రభుత్వ రంగంలోని రక్షణసంస్థలను ప్రపంచ స్థాయి పోటీ సంస్థలుగా తీర్చిదిద్దేందుకు ఎన్.ఒ.డి.లు మరింత క్రియాశీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. 2047వ సంవత్సరానికల్లా ప్రపంచంలోని అగ్రశ్రేణి రక్షణసంస్థల సరసన 20 భారతీయ రక్షణ ఉత్పత్తి సంస్థలు స్థానం సంపాదించేందుకు దోహదపడే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని పిలుపునిచ్చారు.

ఎన్.ఒ.డి.లు తమ పాత్ర ప్రాధాన్యాన్ని, బాధ్యతలను, గుర్తించేలా చేసి, తద్వారా ప్రభుత్వ రంగ రక్షణసంస్థల పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో ఈ చర్చాగోష్ఠిని నిర్వహించారు. అనధికార డైరెక్టర్లు (ఎన్.ఒ.డి.లు) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల మండలిలో గణనీయమైన పాత్ర నిర్వహిస్తారు. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునేందుకు, బోర్డు, మేనేజిమెంట్ పనితీరును నిష్పాక్షికంగా మధింపు చేసేందుకు వారు సహాయపడతారు. కంపెనీ ఉత్పత్తుల, సేవల నాణ్యాతా ప్రమాణాలను సక్రమంగా కొనసాగేలా చూసేందుకు, వాటాదార్ల ప్రయోజనాల సమతుల్యతను కాపాడేందుకు, పర్యావరణ హితమైన సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించేందుకు, కంపెనీలు వనరుల పరిరక్షణను సక్రమంగా పాటించేలా చూసేందుకు ఎన్.ఒ.డి.లు ఎంతగానో దోహదపడతారు.

ఒప్పో ఇండియా 4389 కోట్ల రూపాయల మేర కస్టమ్స్ డ్యూటీ ఎగవేతకు పాల్పడినట్టు గుర్తించిన డీఆర్ఐ

న్యూఢిల్లీ, జులై 14: ఒప్పో ఇండియా 4389 కోట్ల రూపాయల మేర కస్టమ్స్ డ్యూటీ ఎగవేతకు పాల్పడినట్టు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) గుర్తించింది. చైనాకు చెందిన "గ్యాంగ్ డాంగ్ ఒప్పో మొబైల్ టెలికమ్యూనికేషన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ "(ఇకపై ' ఒప్పో చైనా 'గా ప్రస్తావించబడుతుంది)కు అనుబంధ సంస్థ గా పనిచేస్తున్న మెస్సర్స్ ఒప్పో మొబైల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై ' ఒప్పో ఇండియా 'గా ప్రస్తావించబడుతుంది) వ్యవహారాలపై దర్యాప్తు చేసిన డీఆర్ఐ ఈ సంస్థ దాదాపు 4,389 కోట్ల రూపాయల మేరకు కస్టమ్స్ సుంకాన్ని చెల్లించకుండా ఎగవేసిందని గుర్తించింది. ఒప్పో ఇండియా భారతదేశంలో మొబైల్ హ్యాండ్‌సెట్లు, మరియు వాటి ఉపకరణాల తయారీ, అసెంబ్లింగ్, హోల్‌సేల్ వ్యాపారం, పంపిణీ వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఒప్పో, వన్ ప్లస్ మరియు రియల్ మీ తో సహా అనేక బ్రాండ్ల మొబైల్ ఫోన్‌లలో ఒప్పో ఇండియా లావాదేవీలు జరుపుతోంది.

ఒప్పో ఇండియా కార్యకలాపాల పై చేపట్టిన విచారణలో భాగంగా డీఆర్ఐ సంస్థకు చెందిన కార్యాలయాలు, సంస్థకు చెందిన ముఖ అధికారుల నివాసాల్లో సోదాలు నిర్వహించింది. మొబైల్ ఫోన్ల తయారీ కోసం ఒప్పో ఇండియా దిగుమతి చేసుకున్న కొన్ని వస్తువుల వివరాలను ఉద్దేశపూర్వక తప్పుగా ప్రకటించిందని వెల్లడించే పత్రాలు, సాక్ష్యాలను డీఆర్ఐ అధికారులు తమ సోదాల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వివరాలను తప్పుగా చూపించిన ఒప్పో ఇండియా 2,981 కోట్ల రూపాయల వరకు అనర్హమైన సుంకం రాయితీ పొందిందని అధికారులు గుర్తించారు. విచారణలో భాగంగా ఒప్పో ఇండియాలో పనిచేస్తున్న సీనియర్ అధికారులు, సంస్థకు పరికరాలు సరఫరా చేస్తున్న సంస్థల ప్రతినిధులను డీఆర్ఐ అధికారులు ప్రశ్నించి వారి నుంచి వివరాలు రాబట్టారు. పరికరాలను దిగుమతి చేసుకున్న సమయంలో వాటి వివరాలను తప్పుగా ప్రకటించినట్టు డీఆర్ఐ అధికారుల ఎదుట వారు స్వచ్ఛందంగా అంగీకరించారు.

యాజమాన్య సాంకేతికత/బ్రాండ్/ఐపీఆర్ లైసెన్స్ మొదలైన వాటిని వినియోగించినందుకు చైనా సహా పలు ప్రాంతాలకు చెందిన పలు బహుళజాతి కంపెనీలకు ఒప్పో ఇండియా 'రాయల్టీ' మరియు 'లైసెన్స్ ఫీజు' రూపంలో చెల్లింపులు / కేటాయింపులు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కస్టమ్స్ చట్టం, 1962లోని సెక్షన్ 14ను ఉల్లంఘిస్తూ, కస్టమ్స్ వాల్యుయేషన్ (విలువ నిర్ధారణ) నియమాలు 2007 లోని 10వ నిబంధనతో చదవబడిన కస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 14ను ఉల్లంఘిస్తూ, ఒప్పో ఇండియా చెల్లించిన రాయల్టీ మరియు 'లైసెన్స్ ఫీజు' వారు దిగుమతి చేసుకున్న వస్తువుల లావాదేవీ (దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ) లో జోడించబడలేదు. ఈ ఖాతాపై మెసర్స్ ఒప్పో ఇండియా 1,408 కోట్ల రూపాయల మేరకు సుంకం ఎగవేతకు పాల్పడింది.

చెల్లించవలసి ఉన్న చెల్లించిన కస్టమ్స్ సుంకం మధ్య ఉన్న వ్యత్యాసంగా ఒప్పో ఇండియా 450 కోట్ల రూపాయల మొత్తాన్ని స్వచ్ఛందంగా డిపాజిట్ చేసింది.

విచారణ పూర్తయిన తర్వాత 4,389 కోట్ల రూపాయలను కస్టమ్స్ సుంకంగా చెల్లించాలని ఒప్పో ఇండియాకు నోటీసులు జారీ అయ్యాయి. కస్టమ్స్ చట్టం, 1962లోని నిబంధనల ప్రకారం ఒప్పో ఇండియా, దాని ఉద్యోగులు మరియు ఒప్పో చైనాపై జరిమానాలను విధిస్తున్నట్టు కూడా నోటీసులో పేర్కొవడం జరిగింది.

ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్! విద్యార్థులకు సెలవులివ్వకుండా ఆన్‌లైన్ క్లాసులు..

హైదరాబాద్, జులై 14: రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తే.. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు మాత్రం విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులను నిర్వహిస్తున్నాయి. మూడు రోజులు సెలవులివ్వాలనే ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ కొన్ని పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆన్‌లైన్ క్లాసులను నిర్వహిస్తుంటే, మరికొన్ని పాఠశాలలు మాత్రం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు క్లాసులను నిర్వహిస్తున్నాయి. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనం ఇబ్బందులు పడుతుంటే మరోవైపేమో ఆన్‌లైన్ తరగతులను ప్రైవేట్ స్కూళ్లు తమపని తాము చేసుకుంటున్నాయి. భారీ వర్షాల కారణంగా ప్రభుత్వం మొదట జులై 11 నుంచి 13 వరకు సెవులను ప్రకటించింది. వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడవంతో ఆతర్వాత మళ్లిట మరో మూడు రోజులు పొడిగిస్తూ ఈనెల 14 నుంచి 16 వరకు సెలవులను ప్రకటించినప్పటికీ ప్రైవేట్ పాఠశాలలు ఆన్‌లైన్ తరగతులను కొనసాగిస్తున్నాయి. జిల్లాల్లో కొన్ని ప్రాంతాలు విద్యుత్ అంతరాయాలు ఏర్పడి చికటిలోనే ఉన్నాయి. హాలిడే మూడ్‌లో ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులపై ఆసక్తి చూపడం లేదు. కరెంటు కోతలతో, ఇంటర్‌నెట్ సమస్యలతో ఆన్‌లైన్ తరగతులకు కనెక్ట్ కావడం కష్టంగా మారుతోంది.

ఆన్‌లైన్ క్లాసుల ద్వారా క్లిష్టమైన అంశాలను అర్థం చేసుకోవడం కష్టమవుతోందని విద్యార్థులు చెప్తున్నారు. ఒకే ఇంటిలో ఇద్దరు విద్యార్థులు ఉంటే ఒక ఫోను మాత్రమే అందుబాటులో ఉండడం ద్వారా ఒక విద్యార్థి మాత్రమే ఆన్‌లైన్ తరగతులను వినాల్సి రావడంతో మరోక విద్యార్థి నష్టపోతున్నారు. ఇదంతా ఫీజులను వసూలు చేసేందుకే ఆన్‌లైన్ క్లాసులను నిర్వహిస్తున్నట్లు పలువురు తల్లిదండ్రులు విమర్శి

నెదర్లాండ్స్ ప్రధాని శ్రీ మార్క్ రూట్తో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జులై 14: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నెదర్లాండ్స్ ప్రధాని శ్రీ మార్క్ రూట్ తో ఈ రోజు న టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

ఇద్దరు నేత లు జలం అంశం లో వ్యూహాత్మక భాగస్వామ్యం, కీలక రంగం అయినటువంటి వ్యవసాయ రంగం లో సహకారం, ఉన్నత సాంకేతిక విజ్ఞానం మరియు కొత్త గా ఉనికి లోకి వస్తున్న రంగాల లో ద్వైపాక్షిక సహకారాని కి గల అవకాశాలు సహా భారతదేశం-నెదర్లాండ్స్ ద్వైపాక్షిక సంబంధాల పై చర్చించారు. భారతదేశం-యూరోపియన్ యూనియన్ (ఇయు) ల సంబంధాలు, ప్రాంతీయ అంశాలు మరియు ప్రపంచ అంశాల పట్ల ఉభయ నేతలు వారి వారి అభిప్రాయాల ను ఒకరి దృష్టి కి మరొకరు తీసుకు వచ్చారు. ఇంకా ఇండో-పసిఫిక్ రంగం లో సమానమైన దృష్టికోణం మరియు సహకారం వంటి అంశాలు కూడా వారి మధ్య ప్రస్తావన కు వచ్చాయి.

ఉన్నత స్థాయి సందర్శన లు మరియు పరస్పర సంభాషణల ను క్రమం తప్పక కొనసాగిస్తూ ఉండడం ద్వారా భారతదేశం-నెదర్లాండ్స్ సంబంధాలు గత కొన్ని సంవత్సరాల లో ప్రగాఢం అయ్యాయి. ప్రధాన మంత్రులు ఇద్దరి మధ్య 2021వ సంవత్సరం ఏప్రిల్ 9వ తేదీ నాడు వర్చువల్ మాధ్యమం ద్వారా ఒక శిఖర సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడమైంది ఇక అప్పటి నుంచి వారు ఇద్దరి మధ్య తరచు గా సంభాషణ లు జరుగుతూ వస్తున్నాయి. వర్చువల్ సమిట్ సందర్భం లోనే 'జలం అంశం లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' ప్రారంభించడమైంది.

ఈ సంవత్సరం లో, భారతదేశం మరియు నెదర్లాండ్స్ పరస్పర దౌత్య సంబంధాల స్థాపన తాలూకు 75 సంవత్సరాల ఉత్సవాన్ని జరుపుకొంటున్నాయి. భారతదేశం రాష్ట్రపతి 2022వ సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీ నుంచి 7వ తేదీ ల మధ్య కాలం లో నెదర్లాండ్స్ ను అధికారికం గా సందర్శించడం ద్వారా ఈ ప్రత్యేక సన్నివేశాన్ని ఘనం గా నిర్వహించడమైంది.

కేంద్రానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తాం..

హైదరాబాద్, జులై 14: కేంద్ర ప్రభుత్వం కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కోశాధికారి పి.కృష్ణ ప్రసాద్ అన్నారు. కిసాన్ సభ రెండు రోజుల ఆలిండియా వర్క్‌షాప్ సందర్భంగా బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చేందుకు పూనుకుంటున్నదని, సహజ వనరులు, అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు సిద్ధమవుతున్నదని మండిపడ్డారు.

దేశ వ్యాప్తంగా 30 శాతానికి పైగా వ్యవసాయం కౌలు రైతుల ద్వారా జరుగుతున్నదని, వారికి కనీస హక్కులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పంటల వారీగా రైతులను సమీకరించేందుకు ఏఐకేఎస్ జాతీయ స్థాయిలో ప్రయత్నిస్తున్నదన్నారు. వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్రం ప్రయత్నించడం లేదన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు సారంపలి మల్లారెడ్డి, కేంద్ర నాయకులు కేశవ రావు, గోపి, యశంత్ బాబూలాల్ యాదవ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరిబండి ప్రసాద్‌రావు, శోభన్, లెల్లెల బాలకృష్ణ, వివిధ రాష్ట్రాల రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి : చంద్రబాబు

అమరావతి, జులై 14: వరద బాధితులను ఆదుకునే చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ప్రభుత్వానికి సూచించారు. ముందస్తు చర్యల ద్వారా ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించగలమని పేర్కొన్నారు. వరద బాధితులకు టీడీపీ శ్రేణులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వరద బాధితులకు ప్రభుత్వం ఉందనే భరోసా కల్పించాలన్నారు.

వరదలతో 6 జిల్లాలోని 525కు పైగా గ్రామాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. లంక, పోలవరం ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువన నుంచి వస్తున్న నీటితో గోదావరికి వరద ఉధృతి పెరుగుతుంది. దీంతో కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గ్రామాల చుట్టూ వరద నీరు ఉండడంతో రోజువారీ జీవనానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

కనీస అవసరాల కోసం మర పడవలపై ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. అనేక గ్రామాలకు మార్గమధ్యంలో ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు స్థంభించిపోయాయి.

తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ

తిరుపతి, జులై14 :తిరుమల శ్రీవారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గురుపౌర్ణమి కావడంతో విశేషంగా భక్తులు విచ్చేశారు.

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజేస్తారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెప్తున్నాడు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ రమేష్‌బాబు, వీజీఓ బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి, పార్ పత్రేదార్ ఉ మామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూలై 16న ప్రధాని యూపీ పర్యటన.. 'బుందేల్‌ఖండ్ ఎక్స్'ప్రెస్ వే'కి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 14: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022 జూలై 16న ఉత్తరప్రదేశ్ సందర్శిస్తారు. ఈ పర్యటనలో భాగంగా జలౌన్ జిల్లా ఒరై తాలూకాలోని కైతేరి గ్రామంలో ఉదయం 11:30 గంటలకు బుందేల్‌ఖండ్ 'ఎక్స్'ప్రెస్ వే'ని ఆయన ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా అనుసంధానం పెంచడంపై నిబద్ధతతో ఉన్న ప్రభుత్వం ముఖ్యంగా రహదారి మౌలిక సదుపాయాల మెరుగుకు ప్రాధాన్యమిస్తోంది. ఈ మేరకు 2020 ఫిబ్రవరి 29న బుందేల్‌ఖండ్ ఎక్స్'ప్రెస్ వే నిర్మాణానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. అటుపైన ఈ ఎక్స్'ప్రెస్ వే పనులు శరవేగంగా సాగుతూ 28 నెలల్లో పూర్తికాగా, ఇప్పుడు దాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు.

ఉత్తరప్రదేశ్ ఎక్స్'ప్రెస్ వేస్-ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూపీఈఐడీఏ) ఆధ్వర్యాన దాదాపు రూ.14,850 కోట్లతో ఈ 296 కిలోమీటర్ల నాలుగు వరుసల ఎక్స్'ప్రెస్ వే నిర్మితమైంది. కాగా, దీన్ని భవిష్యత్తులో ఆరు వరుసలకు విస్తరించే వీలుంది. ఈ రహదారి చిత్రకూట్ జిల్లాలోని భరత్‌కూప్ సమీపాన గోండా గ్రామం వద్ద 'ఎన్‌హెచ్-35 నుంచి ప్రారంభమై ఎటావా జిల్లాలోని కుడ్రైల్ గ్రామందాకా వెళ్తుంది. అక్కడినుంచి ఆగ్రా-లక్నో 'ఎక్స్'ప్రెస్ వే' తో కలిసిపోతుంది. ఈ మేరకు చిత్రకూట్, బందా, మహోబా, హమీర్‌పూర్, జలౌన్, ఔరైయా, ఇటావా... మొత్తం ఏడు జిల్లాల మీదుగా వెళ్తుంది. బుందేల్‌ఖండ్ 'ఎక్స్'ప్రెస్ వే' ఈ ప్రాంతంలో అనుసంధానాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా దోహదం చేస్తుంది. దీంతో స్థానిక ప్రజలకు వేలాది ఉద్యోగ అవకాశాలు అందివస్తాయి. ఇందులో భాగంగా 'ఎక్స్'ప్రెస్ వే' వెంబడిగల బందా, జలౌన్ జిల్లాల్లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు సంబంధిత పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కాగితం దిగుమతి పర్యవేక్షణ వ్యవస్థ (పిఐఎంఎస్)

న్యూఢిల్లీ, జులై 14: ప్రధాన కాగితపు ఉత్పత్తుల దిగుమతి విధానాన్ని 'ఉచిత' నుండి ' పిఐఎంఎస్ కింద నిర్బంధ రిజిస్ట్రేషన్‌కు లోబడి ఉచితంగా'కి సవరించడం ద్వారా పేపర్ దిగుమతి పర్యవేక్షణ వ్యవస్థ (పిఐఎంఎస్)ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీ ఎఫ్ టీ) ప్రవేశపెట్టింది. పిఐఎంఎస్ అక్టోబర్ 1, 2022 నుంచి అమల్లోకి వస్తుంది. దీనికి సంబంధించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యం 15 జూలై 2022 నుంచి అందుబాటులోకి వస్తుంది.

న్యూస్‌ప్రింట్,చేతితో చేసిన కాగితం , కోటెడ్ పేపర్, అన్‌కోటెడ్ పేపర్, లిథో మరియు ఆఫ్‌సెట్ పేపర్, టిష్యూ పేపర్, టాయిలెట్ పేపర్, కార్టన్‌లు వంటి 201 ఉత్పత్తులు పిఐఎంఎస్ పరిధిలోకి వస్తాయి. దేశానికి చెందిన ఏదైనా ఒక సంస్థ దిగుమతి చేసుకునే కాగితపు ఉత్పత్తులకు పిఐఎంఎస్ వర్తిస్తుంది. , లేబుల్‌లు మొదలైనవి. అయితే, కరెన్సీ పేపర్, బ్యాంక్ బాండ్ మరియు చెక్ పేపర్, సెక్యూరిటీ ప్రింటింగ్ పేపర్ మొదలైన కాగితపు ఉత్పత్తులు తప్పనిసరి రిజిస్ట్రేషన్ నుండి మినహాయించబడ్డాయి.

పిఐఎంఎస్ నిబంధనల ప్రకారం వస్తువులను దిగుమతి చేసుకునేవారు 500 రూపాయలను చెల్లించి ఆన్‌లైన్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను పొందవలసి ఉంటుంది.

దిగుమతి చేసుకొంటున్న ఉత్పత్తి చేరే తేదీకి 75వ రోజు కంటే ముందు లేదా దిగుమతి సరుకు వచ్చే అంచనా తేదీ కంటే 5వ రోజు కంటే ముందు ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను పొందవలసి ఉంటుంది. ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను 75 రోజుల పాటు చెల్లుబాటులో ఉంటుంది. రిజిస్ట్రేషన్ చెల్లుబాటు వ్యవధిలో అదే రిజిస్ట్రేషన్ నంబర్‌తో బహుళ సరుకుల బిల్ ఆఫ్ ఎంట్రీ (ఇనీఇబ) అనుమతించబడిన పరిమాణంలో అనుమతించబడుతుంది.ఇంతేకాకుండా, ప్రత్యేక ఆర్థిక జోన్/ఫ్రీ ట్రేడింగ్ వేర్‌హౌసింగ్ జోన్‌లోని యూనిట్ ద్వారా దిగుమతి చేసుకునే సమయంలో లేదా పిఐఎంఎస్ పరిధిలోకి వచ్చే వస్తువులను ఎగుమతి ఆధారిత యూనిట్ ద్వారా దిగుమతి చేసుకునే సమయంలో కూడా పిఐఎంఎస్ నిబంధనల కింద రిజిస్ట్రేషన్ అవసరం. అయితే, ప్రత్యేక ఆర్థిక జోన్/ఫ్రీ ట్రేడింగ్ వేర్‌హౌసింగ్ జోన్ /ఈఓయూ కి చేరే వస్తువులు పిఐఎంఎస్ రిజిస్ట్రేషన్ కలిగి ప్రాసెసింగ్ జరగకుండా ఉండే సదరు కాగితపు వస్తువులు ప్రత్యేక ఆర్థిక జోన్/ఫ్రీ ట్రేడింగ్ వేర్‌హౌసింగ్ జోన్ /ఈఓయూ నుంచి డొమెస్టిక్ టెరిటరీ ఏరియా (ఆం) లోకి వచ్చే సమయంలో కస్టమ్స్ క్లియరెన్స్ పొందే సమయంలో తిరిగి రిజిస్ట్రేషన్ చేయవలసిన ఉండదు .

"ఇతరులు" కేటగిరీ టారిఫ్ లైన్‌ల క్రింద దిగుమతులను అరికట్టడానికి దేశీయ కాగితం పరిశ్రమ డిమాండ్ ఆధారంగా పిఐఎంఎస్ విధానం రూపొందించబడింది. తక్కువ ఇన్‌వాయిస్ చూపించడం ద్వారా దేశీయ మార్కెట్లోకి అవసరానికి మించి కాగితం ఉత్పత్తులను తీసుకురావడం , తప్పుగా ప్రకటించడం ద్వారా నిషేధించబడిన వస్తువులను దిగుమతి చేసుకోవడం, వాణిజ్య ఒప్పందాల పేరిట ఇతర దేశాల ద్వారా వస్తువులను రీ-రూటింగ్ చేయడం లాంటి అక్రమ విధానాలకు తెరదించాలన్న లక్ష్యంతో పిఐఎంఎస్ విధానం అమలులోకి వస్తుంది. దీనివల్ల ఈ తరగతిలో 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్' కార్యక్రమాలకు ప్రోత్సాహం అందుతుంది.

అయితే, ప్రత్యేక ఆర్థిక జోన్/ఫ్రీ ట్రేడింగ్ వేర్‌హౌసింగ్ జోన్ /ఈఓయూలో 8-అంకెల ఊహ కోడ్‌లో మార్పుతో ప్రాసెసింగ్ జరిగితే, ప్రాసెస్ చేయబడిన వస్తువు పిఐఎంఎస్ పరిధిలోకి 201 టారిఫ్ లైన్‌లలో దేనికైనా వస్తే, డొమెస్టిక్ టెరిటరీ ఏరియా దిగుమతి దారు పిఐఎంఎస్ కింద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2022 లోగో మరియు రేస్ టీ-షర్ట్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జులై 14: ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఎన్ఎండిసి హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ నిర్వహించనున్న ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2022 ఎడిషన్ లోగోను, రేస్ టీ-షర్ట్‌ను నిన్న ఆవిష్కరించారు. మైనింగ్ రంగంలో ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఎన్ఎండిసి ఈ ఏడాది ఆగస్టు 27 మరియు 28 తేదీల్లో జరగనున్న హైదరాబాద్ మారథాన్ టైటిల్ను స్పాన్సర్ చేసింది. కార్యక్రమంలో ప్రపంచ ఛాంపియన్ బాక్సర్ నిఖత్ జరీన్ వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. లోగో, టీ షర్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎన్ఎండిసి సీఎండీ శ్రీ సుమిత్ దేబ్,

ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ సీఎంఓ శ్రీ టి.వి. నారాయణ్ , రేస్ డైరెక్టర్ శ్రీ ప్రశాంత్ మోర్పారియా పాల్గొన్నారు. ఆవిష్కరణ తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు కార్యక్రమ వివరాలు వివరించారు.

హైదరాబాద్ నగరం ప్రధాన మార్గాలలో జరగనున్న ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2022 మరియు కర్టెన్-రైజర్ కార్యక్రమంలో దాదాపు 15,000 మంది పాల్గొంటారు. ఆరోగ్యం మరియు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యత ఇస్తున్న వారు పరుగులో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా కార్యక్రమం జరిగేలా చూసేందుకు 3500 మంది వాలంటీర్లు, 250 మంది వైద్య సిబ్బంది, నగర అధికారులు మరియు పోలీసు సిబ్బంది సహకరిస్తారు. భారతదేశంలో మారథాన్ సీజన్ ప్రారంభానికి గుర్తుగా ఆగస్టు 27న (శనివారం)కర్టెన్ రైజర్ - 5ఐ ఫన్ రన్ నిర్వహిస్తారు. 2022 ఆగస్టు 28 (మారథాన్ ఆదివారం) న 10ఐ, హాఫ్ మారథాన్ (21.095 కి.మీ) మరియు ఫుల్ మారథాన్ (42.195 కి.మీ) జరుగుతాయి.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి నిఖత్ జరీన్ హైదరాబాద్ రన్నర్సుహకారంతో ఎన్ఎండిసి నిర్వహిస్తున్న హైదరాబాద్ మారథాన్ 11వ ఎడిషన్‌తో పాల్గొంటున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. . ప్రజలు చురుగ్గా ఉంటూ జీవించడానికి, శారీరక దృఢత్వం కలిగి ఉండేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటున్న హైదరాబాద్ రన్నర్స్ ను శ్రీమతి నిఖత్ జరీన్ అభినందించారు.

హైదరాబాద్ మారథాన్‌లో ఎన్ఎండిసి పాల్గొనడం పట్ల సంస్థ సీఎండీ శ్రీ సుమిత్ దేబ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఫిట్ ఇండియా కార్యక్రమానికి ప్యాట్రన్ గా ఎన్ఎండిసి సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక దృఢత్వ కార్యక్రమాలకు ఎన్ఎండిసి అండగా ఉంటుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ఎన్ఎండిసి స్పాన్సర్ చేస్తుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ప్రజల కోసం గత 10 సంవత్సరాలుగా కృషి చేస్తున్న హైదరాబాద్ రన్నర్స్ ను శ్రీ సుమిత్ దేబ్ అభినందించారు. హైదరాబాద్ రన్నర్స్ తో కలిసి హైదరాబాద్ మారథాన్‌ను నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్‌లో పాల్గొని 2022 ఎడిషన్‌ను విజయవంతం చేయాలని ఆయన ప్రపంచవ్యాప్తంగా ఉన్న రన్నర్‌లను కోరారు.

ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ సీఎంఓ శ్రీ టి.వి. నారాయణ్ మాట్లాడుతూ ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ లో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చిన నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ద్వారా ప్రజలకు, హైదరాబాద్ నగరానికి చేరువ అవుతామని ఆయన అన్నారు.

వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద ఆంధ్రప్రదేశ్ రైతులకు ఇకపై పంట భద్రత లభిస్తుంది - శ్రీ తోమర్

న్యూఢిల్లీ, జులై 14: కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిల మధ్య జరిగిన చర్చల తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (ఖఓఈఈజ)లో తిరిగి చేరాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను కేంద్ర మంత్రి శ్రీ తోమర్ అభినందించారు. ఈ కీలక నిర్ణయం కారణంగా రాష్ట్రంలోని 40 లక్షల మందికి పైగా రైతుల పంటలకు ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు బీమా సౌకర్యం లభిస్తుంది.

రాష్ట్రాల సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనని సులభతరం చేసిందని శ్రీ తోమర్ చెప్పారు. రైతుల స్థితిగతులను మెరుగుపరచడానికి, వారు అభివృద్ధి చెందడానికి, వ్యవసాయాన్ని అధునాతన వ్యవసాయంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో కలిసి నిరంతరం కృషి చేస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్రంలో ఈ పథకాన్ని మళ్లీ అమలు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి శ్రీ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంతో చర్చించిన తర్వాత రాష్ట్రంలోని రైతులకు పీఎంఎఫ్‌బీవై కింద పంటల బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆంధ్ర ముఖ్యమంత్రి తెలిపారు.

ఖరీఫ్-2022 సీజన్ నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు వారి ఆదాయ-జీవనోపాధిని కల్పించడం ద్వారా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ (స్వయం-ఆధారమైన భారతదేశం) స్వావలంబన గల రైతుల కలలను సాకారం చేయడం ద్వారా వారి సాధికారతకై కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల సూచనలను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి-2020లో రైతులందరికీ స్వచ్ఛంద నమోదు, దిగుబడి అంచనా వివరాల కోసం సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించడం, మొత్తం చెల్లింపు కోసం బీమా కవరేజీ వంటి కొత్త ప్రయోజనాలు ఎంచుకోవడానికి ఈ పథకాన్ని పునరుద్ధరించింది. ప్రస్తుత విధానం ప్రకారం అదనంగా పరిపాలనా ఖర్చుల కోసం 3% కేటాయింపులతో ఇప్పటి వరకు ఎంపిక ఐన రాష్ట్రాలకు భీమా వర్తింప చేశారు

జూలై 7న కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ అహుజా నేతృత్వంలోని బృందం కూడా ఈ పథకానికి సంబంధించి ముఖ్యమంత్రికి వివరాలు సమర్పించింది.ఖఓఈఈజ మరియు రీస్ట్రక్చర్డ్ వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఖీచిఃఅఎూ) ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్-2016 నుండి ఖరీఫ్-2019 వరకు విజయవంతంగా అమలు అయ్యింది.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీమతి. పూనం మాలకొండయ్య, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అభిలాక్ష్ లిఖి కూడా నేటి సమావేశంలో ప్రసంగించారు. పథకం ముఖ్య నిర్వహణాధికారి, జాయింట్ సెక్రటరీ శ్రీ రితేష్ చౌహాన్ స్వాగత ప్రసంగం తో పాటు వివరాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

తెగిన పెద్దవాగు చెక్‌డ్యాం..పరిశీలించిన మంత్రి వేముల

నిజామాబాద్, జులై 14: ఎడతెరిపి లేకుండా భారీ వార్షాలకు జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా, వేల్పూర్ మండలం పచ్చలనడుకుడ గ్రామం వద్ద పెద్దవాగు పై తెగిన చెక్ డ్యామ్ ను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాల రైతులతో మాట్లాడారు.అధైర్య పడొద్దు అండగా ఉంటామని రైతులకు మంత్రి భరోసా కల్పించారు. భీంగల్ మున్సిపల్ కేంద్రంలో భీంగల్- వేల్పూర్ వెళ్లే మెయిన్ రోడ్ పైకి సమీప చెరువులు తెగి వరద ప్రవాహం రావడంతో డ్యామేజీ అయిన రోడ్లను మంత్రి పరిశీలించారు. రాకపోకలకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన వరదలతో నిండి తెగిన మొగిలి చెరువును మంత్రి పరిశీలించారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

ఆ తొమ్మిది మంది కార్మికులు సురక్షితం

కరీంనగర్ , జులై 14:జిల్లాలోని కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ వాగులో చిక్కుకున్న ఒడిశాకు చెందిన 9 మంది ఇటుక బట్టి కార్మికులు సురక్షింతంగా బయటపడ్డారు. వాగులో చిక్కుకున్న కార్మికులను రెస్క్యూ టీం క్షేమంగా ఒడ్డుకు చేర్చింది.

కాగా, విషయం తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను అప్రమత్తం చేశారు. దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. తమ ప్రాణాలను కాపాడిన మంత్రి గంగులకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంట మేయర్ వై సునీల్ రావు, సీపీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో.. టీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నల్లగొండ, జులై 14: నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పొనుగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ..కేసీఆర్ పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు.

టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అందుకే వివిధ పార్టీలకు చెందిన వారు టీఆర్ఎస్ పార్టీ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన అందరిని కుటుంబ ఎఈ కార్యక్రమంలో కనగల్ ఎంపీపీ కరీం పాషా, మండల పార్టీ అధ్యక్షుడు అయిత గోని యాదయ్య, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, పొనుగోడు ఎంపీటీసీ, పులకరం అండాలు వెంకటేష్, మాజీ సర్పంచ్ క్షేత్రయ్య, సింగిల్ విండో చైర్మన్ పులకరం రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఉషయ్య, తదితులున్నారు.

చాడ లింగస్వామి, (విద్యా కమిటీ చైర్మన్), యాకాలపు అంజయ్య, వనం కిషన్, కట్టా సందీప్, కొంక నారాయణ, కొంక సైదులు, కట్ట సాయిలు, కట్ట పార్వతమ్మ, జోగు అంజయ్య, జోగు సువర్ణ, కాడింగు యమున, కొంక లింగమ్మ, గంట స్వామి, నిమ్మల యాదగిరి కొంక ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అమెరికా నుంచి మంత్రి మల్లారెడ్డి రాక

హైదరాబాద్, జులై 14:రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బుధవారం ఘన స్వాగతం లభించింది. 13 రోజుల పాటు అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి మల్లారెడ్డి బుధవారం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి స్వాగతం పలికేందుకు జిల్లాలోని మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, టీఆర్ఎస్ శ్రేణులు ఎయిర్‌పోర్ట్‌కు తరలివెళ్లారు.

ఎయిర్‌పోర్టు నుంచి బోయిన్‌పల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. ఇదిలా ఉండగా

ఆ తొమ్మిది మంది కార్మికులు సురక్షితం

కరీంనగర్ , జులై 14: జిల్లాలోని కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ వాగులో చిక్కుకున్న ఒడిశాకు చెందిన 9 మంది ఇటుక బట్టి కార్మికులు సురక్షింతంగా బయటపడ్డారు. వాగులో చిక్కుకున్న కార్మికులను రెస్క్యూ టీం క్షేమంగా ఒడ్డుకు చేర్చింది.

కాగా, విషయం తెలిసిన వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులను అప్రమత్తం చేశారు. దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. తమ ప్రాణాలను కాపాడిన మంత్రి గంగులకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంట మేయర్ వై సునీల్ రావు, సీపీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

చంద్రబాబుకు చిన్న మెదడు చితికినట్లుంది : మంత్రి రోజా

అమరావతి, జులై 14: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై ఏపీ మంత్రి ఆర్‌కే రోజు మరోసారి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ ప్రజాదరణ కోల్పోయారని చంద్రబాబు అనడం ఆయనకు చిన్న మెదడు చితికిపోయిందే అన్న అనుమానం కలుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రులకు ర్యాంకింగ్ సర్వేపై కూడా రోజా మండిపడ్డారు. పది రోజుల ముఖ్యమంత్రికి ర్యాంకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

ఏపీ మంత్రి ఆర్కే రోజా గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ దర్శనంలో నటి రవళితో కలిసి రోజా శ్రీవారిని దర్శించుకుని ప్రసాదాలు తీసుకున్నారు. ఆలయం వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సీఎంలకు ర్యాంకింగ్ ఇస్తూ చేసిన సర్వేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన సర్వే చేశారో వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు. పది రోజుల క్రితం ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వ్యక్తికి ఐదో ర్యాంకు ఇచ్చి.. మూడేండ్లుగా నిరంతరాయంగా ప్రజల కోసం పరితపిస్తూ సంక్షేమ పథకాలు తెస్తున్న సీఎం జగన్‌కు అట్టడుగు ర్యాంకు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. మా నేత జగన్‌కు చివరి ర్యాంకు ఇవ్వడంతోనే సర్వే సంస్థ లక్ష్యమేమిటో తెలిసిపోయిందన్నారు.

ఇలాంటి సర్వేలన్నీ బోగస్ బాబు చంద్రబాబు చేయిస్తారని, ఆయన చేయించే సర్వేలన్నీ బోగస్ సర్వేలే అని రోజా దుయ్యబట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ చంద్రబాబు ఇలాంటి జిమ్మిక్కులు చాలానే చేస్తాడని అన్నారు. సర్వేల పేరుతో తన గ్రాఫ్ పెంచుకోవడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. చిన్న మెదడు చిట్లిపోయిన చంద్రబాబు, లోకేష్‌లను త్వరగా మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

పునరావాస కేంద్రంలోని వరద ముంపు బాధితులను కలిసిన మంత్రి పువ్వాడ అజయ్

భద్రాద్రి కొత్తగూడెం, జులై 14 (నేటినిజం ప్రతినిధి) :అనంతరం బూర్గంపహాడ్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

ఆనంతరం బూర్గంపహాడ్ గ్రామంలో క్రమంగా వరద నీరు చేరడంతో నిర్వాసితులను తక్షణమే ఖాళీ చేయాలని వారిని మంత్రి కోరారు.

పునరావాస కేంద్రానికి వెళ్ళాలని, అక్కడ అన్ని వసతులు కల్పించమని పేర్కొన్నారు. తెలిసీ ప్రమాదాన్ని కొనితెచ్చుకోవొద్దు అని కోరారు.

మీకు ఎలాంటి ఇబ్బంది లేదని రెండు రోజులు ఓపికగా ఉండాలని సూచించారు. మంచి ఆహారం, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఉన్నాయని వివరించారు.

అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు ఏమైనా కావాలంటే తక్షణమే జిల్లా వైద్యాధికారి సమాచారం ఇచ్చి వెంటనే తెప్పించుకోవాలని సూచించారు.

వారి వెంట ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, తెల్లం వెంకట్రావు తదితరులు ఉన్నారు.

సాహితీ కిరణం
ప్రపంచరికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ
ఆహ్వానము

సాహితీకిరణం సౌజన్యంతో నిర్వహించిన చిరంజీవి జాహ్నవి కొసరాజు (అన్నతాసి) స్మారక జాతీయస్థాయి కవితలపోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం కవిసమ్మేళనం

ముఖ్యఅతిథి : ఆచార్య కొలకలూరి ఇనాక్
పూర్వ ఉపాధ్యక్షులు,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు
సంపాదకులు-నేటినిజం

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి
అధ్యక్షులు-శ్రీ త్యాగరాయ గానసభ

సభాప్రారంభకులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు
సంపాదకులు-సాహితీకిరణం

గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు-సాహితీకిరణం

ఆత్మీయ అతిథి : శ్రీ రమణ వెలమకన్ని
కవి, విమర్శకులు

సభ & కవిసమ్మేళనం నిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సలహాదారులు-సాహితీకిరణం

బహుమతి ప్రదాత
శ్రీమతి కొసరాజు సావూజ్యం
వ్యవస్థాపక అధ్యక్షులు-కొసరాజు ఆర్ జాహ్నవి మెమొరియల్ ఛారిటబుల్ ట్రస్ట్

తేది : జులై 15,2022 శుక్రవారం సా॥6.00 గం॥లకు
వేదిక: శ్రీ త్యాగరాయ గానసభ - కళాసుబ్బారావు కళావేదిక , చిక్కడపల్లి , హైదరాబాద్

శ్రీత్యాగరాయ గానసభ
శ్రీమతి కూనాపరాధర్షిణులు
ప్రధాన కార్యదర్శి

సాహితీకిరణం
శ్రీమతి పాత్తూరి జయలక్ష్మి
మేనేజర్
లయన్ వి.వి.రాఘవరెడ్డి
సలహాదారులు

వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి..: మంత్రి హరీశ్‌రావు

మెదక్, జులై 14 (నేటినిజం ప్రతినిధి):ఆరు రోజులనుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఎమ్మెల్యేలు, మంత్రులు జిల్లా కేంద్రాల్లోనే ఉండి ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయని, రోడ్లు, ఇండ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. దూప్‌సింగ్ తండాలో రోడ్లు దెబ్బతిని రాకపోకలు బంద్ అయ్యాయని చెప్పారు. దూప్‌సింగ్ రోడ్డుపై శాశ్వతంగా బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

నర్సాపూర్ లో కోర్టు భవనం కూలిపోయిందని, దానికి సీడీపీఓ భవనాన్ని తాత్కాలికంగా కేటాయించినట్లు మంత్రి హరీశ్‌రావు వివరించారు. జిల్లాల్లో 370 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని, ఒక్కొక్కరికీ రూ. 3,200 పరిహారం చెల్లిస్తామని చెప్పారు. జిల్లాల్లో చెరువులు పూర్తిగా నిండాయని, పోచారం ప్రాజెక్టు, చెరువులోకి ప్రజలు వెళ్లకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉందని, పాత ఇళ్లలో ఉన్న వారిని క్షేమంగా ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

తెలంగాణ రైతులపై బీజేపీ వివక్ష

తెలంగాణ రైతులపై కేంద్రంలోని బీజేపీ సర్కారు వివక్ష చూపుతున్నదని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తొండి ఆట ఆడినా ప్రతి గింజనూ కొన్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు బియ్యం తీసుకుంటామని ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారని, నూకల నష్టాన్ని తామే భరిస్తామని చెప్పినా ఇప్పుడు బియ్యం ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాలతో వడ్లు మొలకెత్తుతున్నాయని చెప్పారు. బియ్యం ఎందుకు కొంటలేరో టీబీజేపీ నాయకులు తెలంగాణ రైతులకు చెప్పాలన్నారు.

బీజేపీ సర్కారు సహకరించకున్నా రాష్ట్ర రైతాంగాన్ని టీఆర్ఎస్ సర్కారు కాపాడుకుంటుందని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. రాష్ట్రంలో రైతు బంధు ద్వారా రూ. 7,500 ఇచ్చామని చెప్పారు. వానాకాలానికి సంబంధించి నీటి సరఫరా నిర్ణయం తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పంచాయితీ రోడ్ల మరమ్మతుల కోసం రూ. 85 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు.

జిల్లాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంపై సమీక్షించామని, త్వరితగతిన ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ. 6 కోట్లతో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఆగస్టు 7న మెదక్ నియోజకవర్గంలో వెయ్యి ఇల్లు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు రెండో వారంలో తూప్రాన్, వెల్దుర్తిల్లో ప్రారంభిస్తామని చెప్పారు. ఆరునెలల్లో రైల్వేలైన్ కోసం రాష్ట్ర సర్కారు రూ. 50 కోట్లు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే ఎరువుల కోసం మెదక్‌లో ర్యాక్ పాయింట్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

తెరాసకెవి టాటూ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో భారీ ర్యాలీ

ఖమ్మం, జులై 14: (నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం మోటార్ రంగా కార్మికుల నడ్డి విరిచే విధంగా ప్రవేశ పెట్టిన 714 జీవోను రద్దు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కరోనా టైంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డ మోటారు రంగ కార్మికులపై 714 జీవో వలన లేట్ పెనాల్టీ రోజుకు 50 రూపాయలు కట్టాలసి వచ్చింది ఇట్టి సమస్యను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన తెరాసకెవి టాటూ నాయకులు స్పందించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించిన సీఎం కేసీఆర్ కి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతూ తెరాసకెవి టాటూ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకి పాలాభిషేకం చేసి భారీ ర్యాలీని సర్దార్ పటేల్ స్టేడియం నుండి ఇల్లందు క్రాస్ రోడ్ పాత బస్టాండ్ కాలవొడ్డు మీదుగా నిర్వహించిన తెరాసకేవీ టాటూ ఆటో కార్మికులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, టీఆర్ఎస్ కె.వి గౌరవధ్యక్షులు కమర్తపు మురళి, పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెరాసకెవి జిల్లా నాయకులు ఎండి వై పాషా, తెరాసకెవి నగర కార్యదర్శి బుర్రి వినయ్ కుమార్, టాటూ నగర అధ్యక్షుడు వేమ సెల్వరాజు, కార్యదర్శి దుర్గ ప్రసాద్ గుప్తా, కోశాధికారి ఎస్కె. జాని మియా నగర కమిటి సభ్యులు అడ్డా ప్రెసిడెంట్స్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

గులాబీ జెండా అందరికీ అండ : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, జులై 14 (నేటినిజం ప్రతినిధి): గులాబీ జెండాయే అందరికి అండ అని, సీఎం కేసీఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామ రక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) మండలం అస్లా తండా, మిడతనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 132 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఎనిమిదేండ్లుగా రాజకీయాలకతీతంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల ను వీడి టీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. సూర్యాపేటతో పాటు ఉమ్మడి జిల్లాలో గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయన్నారు.

ఇప్పటికే విపక్షాలు ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడిందని.. ఇంకా ఆయాపార్టీలలో కొనసాగుతున్న నాయకులు సైతం స్వచ్ఛందంగా తరలి రావడం మంచి పరిణామం అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. రెండు గ్రామాల నుంచి నేతలు వాంకుడోతు భీమా, కరుణాకర్, హార్య, సామ లక్ష్మారెడ్డి, జ్ఞాన సుందర్, వంటి నేతలతో పాటు వారి అనుచరులు , కుటుంబసభ్యులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, ఎంపీపీ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, సింగిల్ విండో చైర్మెన్ కోకొనతం సత్యనారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోలెద్దు జానయ్య తదితరుల పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు...!

-వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు భరోసానివ్వాలి.
-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జూలై 14 (నేటి నిజం ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగా కుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శరత్ జిల్లా ఆసు పత్రి ఆర్ఎంవో, సూపరిండెంట్ లకు ఆదేశించారు.

గురువారం కలెక్టర్ శరత్ ఆకస్మి కంగా జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రి మొత్తం కలియతిరిగి వార్డులను, కారిడార్ లను, ఆయా గదులన్నింటిని పరిశీలించారు. బ్లడ్ టెస్ట్ ,తదితర టెస్టులకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది ఆసుపత్రులకు వచ్చే రోగులకు మేమున్నామంటూ భరోసా కల్పించాలన్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లతో జిల్లా ఆస్పత్రి పాత భవనంలోని కొన్ని వార్డులలో, కారిడార్ లో నాలుగైదు చోట్ల చుక్కలు చుక్కలుగా నీరు కారుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆస్పత్రికి వచ్చి పరిశీలించామన్నారు. ఒక భవనానికి మరో భవనానికి మధ్య జాయింట్స్ ఉన్నచోట అక్కడక్కడ నీరు చుక్కలు చుక్కలుగా కారుతున్నట్లు గమనించామని, ఆర్ ఎం ఓ, సూపరిండెంట్ సంయుక్తంగా కారిడార్లలో ఎప్పటికప్పుడు మనుషులను పెట్టి క్లీన్ చేయి స్తున్నట్లు తెలిపారు. బాగున్న వార్డులలో పేషెంట్లను సర్దుబాటు చేస్తున్నామని తెలిపారు.

ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారానికి ఆర్ అండ్ బి, టి ఎస్ ఐ ఎం ఐ డి సి ఈ ఈ లతో చర్చించి తక్షణ పరిష్కారం దిశగా చర్యలు చేపట్టనునట్లు పేర్కొన్నారు.

ఆస్పత్రిలోని లిఫ్ట్ కూడా గత రెండున్నర నెలల నుండి పనిచేయడం లేదని దృష్టికి వచ్చిందన్నారు. ఈ వారంలోగా మరమ్మత్తులు చేసి రోగులకు అందుబా టులోకి తెచ్చే విధంగా చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత మరింత బాగుండాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీకి స్పష్టం చేశారు.

ఆసుపత్రిలో వైద్యులు వైద్య సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలు బాగున్నవని, ఆస్పత్రి అంతా పరిశుభ్రంగా ఉందని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

మెడికల్ కళాశాల పనుల పురోగతిని పరిశీలించారు. పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజార్షి షా, ఆస్పత్రి సూపరిండెంట్ డా. అనిల్ కుమార్, ఆర్ అండ్ బి, టి ఎస్ ఐ ఎం ఐ డి సి ఈ ఈ లు, రెవిన్యూ డివిజనల్ అధికారి, డాక్టర్లు తదితరులు ఉన్నారు.

హెలికాప్టర్‌ను తెప్పించి ఇద్దరి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మంచిర్యాల, జులై 14: భారీ వర్షాలకు జిల్లాలో వాగులు, వంకలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి.

కాగా, చెన్నూరు మండలం సోమన్‌పల్లి వద్ద గోదావరి నదిలో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే స్పందించారు.

వరదలో చిక్కుకున్న ఇద్దరిని కాపాడడానికి మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి హెలికాప్టర్‌ను తెప్పించి ఇద్దరి ప్రాణాలు కాపాడారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే సుమన్‌పై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఏపీలో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

అమరావతి, జులై 14: ఏపీలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు జిల్లాలో కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మున్సిపల్ వినూత్న నిరసన తెలిపారు. వైఎస్సార్ విగ్రహం వద్ద అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చుండి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెత్త ట్రాక్టర్లు బయటకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు.

ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మెడికల్ అలవెన్సులు ఇవ్వాలని, కార్మికులకు పనిభారం పెరిగినందును అదనపు సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. పార్వతిపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు మెడకు ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలిపారు.

అనంతపురంలో కార్మికులు రహదారిపైనే భోజనాలు చేసి నిరసన తెలిపారు. కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని, కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని నినాదాలు చేశారు.

అర్హులందరికీ సీఎం రిలీఫ్ ఫండ్

హైదరాబాద్, జులై 14: పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.

బహదూర్‌పూరకు చెందిన అశ్రఫ్‌ఖాన్‌కు రూ.60వేలు, గోల్నాకకు చెందిన సాయిశ్రీనివాస్‌కు రూ.38వేలు, అంబర్‌పేట ఓవైసీనగర్‌కు చెందిన మహ్మద్ అఫ్రాన్‌కు రూ.15వేలు, చిలుకానగర్‌కు చెందిన సుబ్బయ్యకు రూ.38వేలు, కాచిగూడకు చెందిన నిఖత్ బేగంకు రూ.32వేలు, అంబర్‌పేట దుర్గానగర్‌కు చెందిన కె.శ్రీనివాస్‌కు రూ. 26వేలు, బాగ్‌అంబర్‌పేట బుర్జుగల్లీకి చెం దిన హాకిమ్‌సింగ్‌కు రూ.24వేలు, నల్లకుంటకు చెందిన వి.లావణ్యకు రూ.1 లక్ష, అంబర్‌పేట బాపునగర్‌కు చెందిన కళావతికి రూ.60వేలు, పటేల్‌నగర్‌కు చెందిన పోచయ్యకు రూ.60వేలు, కాచిగూడకు చెందిన రవీందర్‌యాదవ్‌కు రూ.31 వేల 500, కాచిగూడ నెహ్రూ నగర్‌కు చెందిన మక్బుల్‌పటేల్‌కు రూ.60వేలు, మల్లికార్జుననగర్‌కు చెందిన బాలాజీకి రూ.24వేలు, తిలక్‌నగర్‌కు చెందిన అశోక్‌కుమార్‌కు రూ.3లక్షలు, గోల్నాకకు చెందిన జి.సుధాకర్‌కు రూ.92వేలు, మొత్తం రూ.9 లక్షల 60వేల 500 విలువగల చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ?అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంజీరా డ్యాం, సింగూర్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ....!

సంగారెడ్డి జూలై 14 (నేటి నిజం ప్రతినిధి) వర్షాల దృష్ట్యా ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి తో కలిసి జిల్లాలోని మంజీరా డ్యామ్, సింగూర్ ప్రాజెక్టులను సందర్శించి పరిశీలించారు.

గత ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సింగూర్, మంజీరా డ్యామ్ నీటిమట్టాలను, ప్రస్తుత పరిస్థితి ని పరిశీలించారు. మంజీరా సింగూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వలు, ప్రస్తుత నీటిమట్టం, ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో తదితర విషయాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష తీవ్రత తగ్గినప్పటికీ అధికారులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా నీటిపారుదల, విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షించాలన్నారు. ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా ఆయా అధికారులు ముందస్తు ప్రణాళికతో అన్నివేళలా అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టు నుండి నీరు వదిలే ముందు ముంపు గ్రామాల ప్రజలకు టామ్ టామ్ ద్వారా తెలియజేసి అప్రమత్తం చేయాలని తాసిల్దార్, ఎంపీడీవో కు సూచించారు.

వర్షాలు తగ్గేవరకు మంజీరా డ్యాం, సింగూర్ ప్రాజెక్టుల వద్దకి పర్యాటకులను అనుమతించవద్దని సూచించారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్ ఈ. మురళీధర్, ఈ ఈ మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ మాధవరెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి నగేష్, ఆయా ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, తదితర అధికారులు ఉన్నారు.

అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలి : మంత్రి కొప్పుల

జగిత్యాల, జులై 14: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులకు మంత్రి ఆదేశించారు. గతవారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో నెలకొన్న తాజా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుతో సమన్వయం చేసుకుంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అవసరం అయితే తప్ప ప్రజలు బయటక వెళ్లొద్దన్నారు.

148రోజులు-12రాష్ట్రాలు-203 నియోజక వర్గాల్లో - రాహుల్ గాంధీ పాదయాత్ర

న్యూఢిల్లీ, జులై 14: అక్టోబర్ 2నుండి భారత్ జోడో పేరుతో సుదీర్ఘ పాదయాత్రకి శ్రీకారం చుట్టారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. 148 రోజుల పాటు 12 రాష్ట్రాల్లోని 203 నియోజకవర్గాలలో రాహుల్ పాదయాత్ర సాగనుంది. మొత్తం 3,600 కిలోమీటర్ల మీర రాహుల్ గాంధీ పాదయాత్ర సాగనుంది. తమిళనాడులోని కన్యాకుమారి నుంచి ఈ యాత్ర ప్రారంభమై.. కాశ్మీర్‌లో ముగియనుంది. రాహుల్ గాంధీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన యూరప్‌కు వెళ్లారని.. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని సమాచారం. అయితే రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్, పార్లమెంట్ వర్షకాల సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన తిరిగి స్వదేశానికి చేరుకుంటారట.

ఆదివారం ఆయన ఇండియాకు చేరుకునే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామాలు చోటుచేసుకున్న సమయాల్లో రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లడం.. ఆయన నాయకత్వ నిబద్ధతపై అనే ప్రశ్నలకు తావిస్తోంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక చోట కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు సందర్భాల్లో రాహుల్ విదేశీ పర్యటనలు చేయడంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా గోవా కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొన్న వేళ.. రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

ఏ పదాన్ని నిషేధించలేదు.. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ, జులై 14: పార్లమెంట్‌లో ఏ పదాన్ని ఉపయోగించకుండా నిషేధమేది విధించలేదని.. సభ్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పవచ్చని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. 'సిగ్గుచేటు, 'జుమ్లాజీవి', 'దుర్వినియోగం', 'ద్రోహం', 'అవినీతి', 'నాటకం', కొవిడ్ స్ప్రెడర్, స్నూప్‌గేట్ తదితర పదాలు అన్‌పార్లమెంటరీగా పేర్కొంటూ లోక్‌సభ సెక్రటేరియట్ బుక్‌ను విడుదల చేయగా.. వివాదాస్పదమైంది.

ఈ క్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ పార్లమెంటరీ పద్ధతులపై అవగాహన లేని వ్యక్తులు రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని, చట్టసభలు ప్రభుత్వంతో సంబంధం లేకుండా పని చేస్తాయన్నారు. 'సభ్యులకు స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఉంది. ఆ హక్కును ఎవరూ లాక్కోలేరు. కానీ, అది పార్లమెంట్ పద్ధతి ప్రకారం ఉండాలి' అన్నారు. చట్టసభలు ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉన్నాయన్న ఆయన.. 1959 నుంచి ఈ సాధారణ అభ్యాసం కొనసాగుతుందన్నారు. తొలగింపు కోసం ఎంచుకున్న పదాలను అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష సభ్యులు కూడా ఉపయోగించారని బిర్లా పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. లోక్‌సభ సెక్రటేరియట్ విడుదల చేసిన బుక్‌లెట్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, టీఎంసీ ఎంపీ ఒబ్రెయిన్‌తో పాటు పలువురు విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనను సరైన రీతిలో ఎండగడుతూ చేసే వ్యాఖ్యలు ఇప్పుడు అన్‌పార్లమెంటరీ పదాలుగా మారాయంటూ రాహుల్ విమర్శించారు. తాను ఆ పదాలను వాడుతానని, దమ్ముంటే స్పీకర్ తనను సస్పెండ్ చేయాలని టీఎంపీ ఎంపీ సవాల్ విసిరారు.

ఆధునిక మహిళ చరిత్రను పునర్లిఖిస్తుంది

పురవే ప్రచురణలు

ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక

జిజ్ఞాసా వేదిక

సంయుక్త ఆధ్వర్యంలో

స్త్రీవాద సిద్ధాంతం - సాహిత్య విమర్శ

అంతర్జాల సమావేశాల పరంపర-22

అంశం

స్త్రీవాద సిద్ధాంత నిర్మాతలు - బెల్ హుక్స్

అధ్యక్షత : కె.ఎన్. మల్లీశ్వరి

వక్త : పి. లలిత

చర్చ ప్రారంభకులు : ఎం. ప్రగతి

సమన్వయకర్త : జె. ఝాన్సీ

తేదీ : 17-7-2022 ఆదివారం

ఉదయం 11 గం॥లకు

Zoom ID : 8254545523

Password : PRARAVERKS

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పువ్వాడ పర్యటన

- ముఖ్యమంత్రి ఆదేశాలతో అనుక్షణం అప్రమత్తంగా జిల్లా యంత్రాంగం
- జిల్లాలో ముందస్తు చర్యలతో ఎలాంటి ఆస్థినష్టం, ప్రాణనష్టం లేవు
- వరద ఉధృతి పెరగడంతో పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు
- ముంపు గ్రామాల చుట్టూ పూర్తి స్థాయి రక్షణ చర్యలు
- అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావొద్దు, వాగులు, వంకలు ప్రమాదకరంగా ఉన్న ద్రుష్ట్యా ఎటు వెళ్లొద్దు
- అంటువ్యాదులు ప్రభలకుండా ప్రభుత్వం చర్యలు
- స్థానికుల బాగోగులు చూసుకుంటూ, అధికార యంత్రాంగం తక్షణం స్పందించేవిదంగా స్వయంగా పర్యవేక్షణ

భద్రాద్రి కొత్తగూడెం, జులై 14 (నేటి నిజం ప్రతినిధి) : రాష్ట్రంలో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గొదావరి నది ప్రభావితమైన ప్రాంతాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తూ, అప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో అన్నిరకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉన్నామన్నారు.

ముందస్తుగా ప్రమాదాలు జరగకుండా తీసుకున్న చర్యలతో రోడ్లపై ప్రమాదకర పరిస్థితులు, నీటి నిలువ లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు గోదావరి ముంపు గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

గత మూడు రోజులుగా భద్రాచలం లోని బస చేసి ఆయా సహాయక ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో వర్షంలోనే తిరుగుతూ సహాయక చర్యల్ని పర్యవేక్షిస్తున్నారు.

భద్రాచలంలోని సారపాక బీపీఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని వరద ముంపు బాధితులను కలిసి ధైర్యం కల్పించారు.

అనంతరం బూర్గంపహాడ్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వచ్చిన బాధితులను కలిసి మాట్లాడారు.

బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఇంకా లోతట్టు ప్రాంతంలోనే ఉన్న వారిని కూడా తక్షణమే శిబిరానికి తరలించాలని అధికారులకు సూచించారు.

బూర్గంపహాడ్ గ్రామంలో క్రమంగా వరద నీరు చేరడంతో నిర్వాసితులను తక్షణమే ఖాళీ చేయాలని వారిని మంత్రి కోరారు. పునరావాస కేంద్రానికి వెళ్ళాలని, అక్కడ అన్ని వసతులు కల్పించమని పేర్కొన్నారు. తెలిసి ప్రమాదాన్ని కొనితెచ్చుకోవొద్దు అని కోరారు.

అంటువ్యాదులు ప్రభలకుండా చర్యలు తీసుకుంటున్నామని ముసురుకు తోడు, వరదతో నీళ్లు నిండిన ప్రాంతాల్లో సంచార వైద్య బృందలను తిప్పుతున్నామని ఎవరికి ఎలాంటి వైద్య సహాయం అవసరమైనా తక్షణమే స్పందిస్తున్నామన్నారు మంత్రి వివరించారు.

భద్రాచలం పట్టణంతో పాటు జిల్లా మొత్తంలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్థినష్టం జరగకుండా వకడ్బందీ చర్యలు తీసుకున్నామని, ఇందుకోసం యావత్ ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు.

ఇప్పటికే వరద తాకిడి తీవ్రంగా ఉందని, ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా భద్రాచలం బ్రిడ్జి ని నేటి (గురువారం) సాయంత్రం 5గంటల నుండి 48 గంటల పాటు మూసివేస్తున్నట్లు తెలిపారు.

భద్రాచలం, బూర్గంపాడు మండలాల ప్రజలు బయటికి రాకుండా నియంత్రణ చేసేందుకు అధికారులు 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. అత్యవసరం అయితే తప్పా ప్రజలు ఇంటి నుండి బయటకు రావొద్దని, జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని మంత్రి పువ్వాడ కోరారు.

వారి వెంట ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటీడీఏ పిఓ గౌతమ్, సిఆర్ ఇరిగేషన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర రెడ్డి, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, తెల్లం వెంకట్రావు, అధికారులు ఉన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపుమాధవి

రాజన్న సిరిసిల్ల, జులై 14 (నేటినిజం ప్రతినిధి): గత 6 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నిండు కుండలా ప్రవహిస్తున్న మన వేములవాడ మూల వాగు వద్ద గురువారం మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని వాగులో నీటి ప్రవాహం ఇలాగే ఉండాలని రైతుల ఇంట ఎప్పుడు పండుగ వాతావరణం ఉండాలని గంగమ్మ తల్లి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని వేడుకోవడం జరిగిందని వేములవాడ పట్టణంలో 3 చెక్ డ్యామ్ లను నిర్మించుకోవడం జరిగిందని ఈ చెక్ డ్యామ్ ల నిర్మాణం వల్ల పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా ఎల్లప్పుడు చెక్ డ్యామ్ ల లో నీటిని నిల్వ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రమేష్ బాబు కృషితోనే పట్టణ ప్రజలకు సాగునీరు,త్రాగునీరు పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని గతంలో గుడి చెరువులో 365 రోజులు నీరు ఉండే విధంగా మానేరు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గుడి చెరువులో నీరు ని నిల్వ చేయడం జరిగిందని ఈ చెక్ డ్యామ్ ల నిర్మాణాల వల్ల ప్రజలకు సాగునీరు తాగునీరు కు ఎలాంటి ఇబ్బంది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా చెక్ డ్యాములు నిర్మించి జలాశయాలు చెరువులు ఎప్పుడూ నిండుకుండలా ఉండేవిధంగా ఉండడానికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్యే రమేష్ బాబు కి వేములవాడ పట్టణ ప్రజల తరఫున మా మున్సిపల్ పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యామ్ సుందర్ రావు,వైస్ చైర్మన్ మధు రాజేందర్ , మున్సిపల్ పాలక వర్గ సభ్యులు బింగి మహేష్ నిమ్మశెట్టి విజయ్ ,జొగి ని శంకర్ , పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు , టీఆర్ఎస్ నాయకులు కొండ కనకయ్య , గూడూరి మధు కందుల క్రాంతికుమార్ , కుమ్మరి శ్రీనివాస్ , బిజెపి నాయకులు అన్నారం శ్రీనివాస్ , ముప్పిడి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలోని మల్లెల తీర్థానికి టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీస్

హైదరాబాద్, జులై 14: శ్రీశైలంలోని మల్లెల తీర్థానికి రోజువారీ ప్రత్యేక బస్సు సర్వీస్ ను తెలంగాణ ఆర్టీసీ ప్రారంభించింది. ప్రతి రోజూ ఈ బస్సు సర్వీసు మల్లెల తీర్థం జలపాతానికి పర్యాటకులను తీసుకెళ్లనుంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి ఈ సర్వీసు ప్రతి రోజు ఉదయం 7 గంటలకు బయల్దేరుతుంది. అక్కడి నుంచి మళ్లీ 8.30 గంటలకు తిరుగు ప్రయాణమవుతుంది.

అలాగే, ప్రతి రోజూ సాయంత్రం 4 గంటలకు మరో సర్వీసు ఉంటుంది. ఇది కూడా సాయంత్రం 5.30 గంటలకు అక్కడి నుంచి బయల్దేరుతుంది. హైదరాబాద్ నుంచి మల్లెల తీర్థం 173 కిలోమీటర్ల దూరంలో ఉంది. అచ్చంపేట నుంచే 55 కిలోమీటర్లు ఉండడం గమనార్హం. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండే ఈ జలపాతాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు విచ్చేస్తుంటారు. దీంతో వారి సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు ఏర్పాటు చేసింది.

'ఏ జాతే హుఏ లంహే' అంటూ పాడిన జవాన్ విక్రమ్ జిత్ సింగ్..

న్యూఢిల్లీ, జులై 14: 1997లో విడుదలైన బాలీవుడ్ చిత్రం 'బోర్డర్' భారత సైన్యాన్ని, దేశాన్ని రక్షించిన సైనికుల జీవితాన్ని చిత్రించిన అత్యుత్తమ చిత్రాల్లో ఒకటి. సినిమా ద్వారా సరిహద్దులను రక్షించే వారి ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఈ చిత్రం గురించి ఖచ్చితంగా చర్చించబడుతుంది. ఈ సినిమాలోని పాటలు కూడా సైనికులను విభిన్నమైన జీవితం, సెంటిమెంట్‌లలోకి తీసుకెళ్తాయి. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) జవాన్ విక్రమ్‌జిత్ సింగ్ ఈ చిత్రంలోని సూపర్ డూపర్ హిట్ పాట 'ఏ జాతే హుఏ లంహే?'ని తన అద్భుతమైన స్వరంతో, హృదయాన్ని హత్తుకునే శైలిలో పాడినప్పుడు ప్రజలు ఇది విన్న తర్వాత ఉద్వేగానికి లోనయ్యారు. కానీ జవాన్లు ఉద్వేగానికి లోనయ్యారు. అతని నైపుణ్యాలను మెచ్చుకోవడం ప్రారంభించాడు. ఐటీబీపీ జవాన్ పాడిన ఈ పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

విక్రమ్‌జిత్ సింగ్ ఏ జాతే హుఏ లంహే ' పాటను ఆలపించిన రీతిలో జనం తన అభిమానాన్ని చాటుకున్నారు. అతను తన సహచరుల కోరిక మేరకు ఈ పాటను పాడాడు. దాని వీడియో కూడా రూపొందించబడింది. దేశభక్తి ఈ అందమైన ఉదాహరణ దేశం స్వంత సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ కూ యాప్‌లో సంగ్రహించబడింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) తన అధికారిక కూ హ్యాండిల్ ద్వారా ఒక అందమైన పోస్ట్‌ను భాగస్వామ్యం చేసింది. దీనిలో వారు బోర్డర్ చిత్రం నుండి ఈ పాటను పాడటం వినవచ్చు. వారు ఇలా పోస్ట్ చేసారు:

గడిచిన క్షణాలు..ఒక సమావేశంలో పాడటం.

ITBP కానిస్టేబుల్ విక్రమ్‌జిత్ సింగ్ బోర్డర్ (1997) సినిమా నుండి ఒక పాట పాడారు. ఈ వీడియోను షేర్ చేయడంతో జనాలు తీవ్రంగా స్పందిస్తున్నారు. యువకుడిగా విక్రమ్‌జిత్ సింగ్ పాడిన పాటలు విని కొందరు భావోద్వేగానికి లోనవగా, మరికొందరు విక్రమ్‌జిత్ సింగ్ వాయిస్‌ని ప్రశంసిస్తున్నారు. ఐటిబిపి జవాన్ విక్రమ్‌జిత్ సింగ్ పాట వైరల్ కావడం ఇదే మొదటిసారి కాదు, అతని పాటలు చాలా వరకు వైరల్‌గా మారాయి. అతను తన మధురమైన గాత్రంలో పాడటంలో ప్రసిద్ధి చెందాడు.

గుంపులో ఎక్కడ పరించినా వేలాది స్వరాలు ఏకధాటిగా ఆలపిస్తూ సభకు దేశభక్తి రంగును పూస్తాయి. అటువంటి పరిస్థితిలో దేశ సైనికుడు ఈ పాటను పాడినప్పుడు, వినేవాడు లేచి నిలబడటం తప్పనిసరి.

పాటలంటే ఇష్టం :

ITBP కానిస్టేబుల్ విక్రమ్‌జిత్ సింగ్ ఇప్పటికే తన మధురమైన వాయిస్ పాటలతో మీడియాను దామినేట్ చేశాడు. విక్రమ్‌జిత్ సింగ్ చాలా పేరున్న ముఖం. అతను ఇప్పటికే 2017 సంవత్సరంలో ఒక ప్రైవేట్ ఛానెల్‌లో ప్రసారమైన టాలెంట్ హంట్ షో రైజింగ్ స్టార్‌లో కంటెస్టెంట్‌గా చేరాడు. ఈ పోటీ ద్వారా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నాడు.

అంతటితో ఆగలేక పోయినా అందరి ప్రశంసలు అందుకున్నాడు.

విక్రమ్ మొదటిసారి ఈ కార్యక్రమానికి హాజరైనప్పుడు, అతను తన యూనిఫాం ధరించి మాత్రమే అందులో భాగమయ్యాడు. ఐటిబిపికి చెందిన పాట, ఈ యూనిఫాం తన గుర్తింపు అని ఆ సమయంలో అతను చెప్పాడు.

ఆ సమయంలో అతడిని ప్రోత్సహించేందుకు అతని బెటాలియన్ కూడా వేదికపైకి వచ్చింది. కరోనా వారియర్స్ కూడా ప్రోత్సహించారు.

కరోనా వారియర్స్‌కు అంకితం చేస్తూ విక్రమ్‌జిత్ సింగ్ కూడా ఒక పాట పాడారు. దీని ఎమోషనల్ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యింది. కరోనాపై పోరాటంలో ముందు వరుసలో ఉన్న యోధులకు అంకితం చేయబడిన ఈ పాట ప్రజల హృదయాలను గెలుచుకుంది. ప్రపంచ అంటువ్యాధికి వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటంలో కరోనా వారియర్స్ అభిరుచిని తాజాగా ఉంచడానికి సైన్యం తరపున విక్రమ్‌జిత్ సింగ్ చేసిన ఈ అద్భుతమైన చొరవను ప్రజలు ఇష్టపడ్డారు.

వరుణ్ కుమార్ రాసిన రఖ్ హౌసల్, హిమ్మత్ న హార్, హర్ ముష్కిల్ కో కర్ దే తు పార్ అనే పాట లిరిక్స్. బయటి శత్రువుల నుంచి దేశాన్ని కాపాడుతున్న ఇండియన్ ఆర్మీ.. దేశంలోని శత్రువులతో (కరోనా) పోరాడుతున్న యోధుల ధైర్యాన్ని పెంచుతున్నట్టు వీడియో చూస్తుంటే అనిపిస్తోంది.

కూలి పోయిన ఇళ్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, జులై 14 (నేటినిజం ప్రతినిధి): గత ఆరు రోజులుగా వర్షంకురుస్తున్న కారణంగా వేములవాడ రూరల్ మండలం చేక్పల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ముదిగం పెల్లి రాజేశ్వరి భర్త రాజయ్య ఇల్లు వర్షం కారణంగా నేలమట్టం కూలి పోవడం జరిగింది .

విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచి జైపాల్ రెడ్డి, రూరల్ మండల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి గారు, ఎంపిటిసి వెల్మ నర్సవ్వ- బాల్ రెడ్డి , అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎడపెల్లి మహేష్, రూరల్ మండలం, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడపల్లి విష్ణు, స్థానిక వార్డు సభ్యులు తలారి లత- రవి, వీఆర్ఏ చొప్పరి తిరుపతి పరిశీలించారు . ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారుటిఆర్ఎస్ పార్టీ రూరల్ మండలం అధ్యక్షులు గొస్కుల రవి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబుతో తో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు

నిజామాబాద్ జిల్లాలో 49 వేల ఎకరాల్లో పంట నష్టం

నిజామాబాద్, జులై 14: గడిచిన వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలకు నిజామాబాద్ జిల్లా అతలాకుతలమైంది. కాగా, జిల్లా వ్యాప్తంగా 25 వేల 869 మంది రైతులకు చెందిన 49వేల 591 ఎకరాల పంట నష్టం సంభవించినట్టు వ్యవసాయ శాఖ పేర్కొంది.

సోయా, పత్తి, వరి పంటలు అత్యధికంగా వరదల్లో మునిగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. వ్యవసాయ భూముల్లో వరద నిలిచి ఉండడంతో పంట నష్టం వివరాల గణన ఇంకా కొనసాగుతూ ఉందని అధికారులు చెప్పారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దుః ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జులై 14:గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలుకురుస్తున్నాయి. దీంతో వరదలపై సీఎం కేసీఆర్ నిరంతరం సమీక్షిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె గురువారం పలు ట్వీట్లు చేశారు.

"రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలపై సీఎం కేసీఆర్ గారు నిరంతరం సమీక్షిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎప్పటికప్పుడు తగిన ఆదేశాలు అందిస్తూ కుటుంబ పెద్దలా అండగా నిలుస్తున్నారు.

ప్రసవానికి వారం గడువున్న గర్భిణులను కూడా ముందుగానే ఆస్పత్రులకు తరలించి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారు. వరద ప్రాంతాల్లో వైద్యం, విద్యుత్, తాగునీటి వసతులకు ఎలాంటి అవాంతరాలు రాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నలా వ్యవహరిస్తున్నారు.

ఒకవైపు ప్రభుత్వం మరోవైపు టీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆహారం పంపిణీ చేస్తూ ప్రజలకు ధైర్యాన్ని ఇస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నా.." అని కవిత వరుసగా ట్వీట్లు చేశారు.

తాగునీరు కలుషితం కాకుండా జలమండలి ఫోకస్

హైదరాబాద్, జులై 14: తాగునీరు కలుషితం కాకుండా జలమండలి ఫోకస్ పెట్టింది. మియాపూర్‌లో జలమండలి ఎండీ దాన కిషోర్ పర్యటించారు. ఎంఏ నగర్‌లో తాగునీటిని తనిఖీ చేశారు. తాగునీటి నాణ్యతపై దాన కిషోర్ ఆరా తీశారు. అసలే వర్షాకాలం. ఆపై వారం రోజులుగా మిన్ను మన్ను ఏకం అయ్యేలా వర్షం కురుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లోనే అంటువ్యాధులు ప్రబలుతాయి. ఈనేపథ్యంలో ఇంటింటికీ సరఫరా చేసే తాగునీటి విషయంలో అధికారులు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో రహదారులు బురదమయం అయ్యాయి. చాలాచోట్ల సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు, వరద రోడ్లపైనే నిలుస్తోంది. చెత్తాచెదారంతో పాటు వ్యర్థాలు రహదారులపైకి చేరి దుర్గంధం వెదజల్లుతున్నాయి. నీరు నిల్వ ఉంటుండటంతో దోమలు విజృంభిస్తున్నాయి. దీనికి తోడు వాతావరణం చల్లబడగా, సీజనల్, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ప్రధానంగా విషజ్వరాలు, మలేరియా, డెంగీ, అతిసార వ్యాప్తిచెందే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన పడుతున్నారు.

492 మందులకు ధర ఒప్పందం

అమరావతి, జులై 14: రాష్ట్రంలో 492 ఔషధాల కొనుగోలుకు ధర ఒప్పందం కుదుర్చుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని స్పష్టం చేశారు. అదే పొరుగు రాష్ట్రాల్రు తీసుకుంటే తెలంగాణ 378, తమిళనాడు 348, బీహార్ 253 రకాల ఔషధాలకు మాత్రమే కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నాయని వివరించారు. రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్‌లోని కలెక్టర్స్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం మంత్రి విడదల రజని ఏపీఎంఎస్ ఐ డీసీ (ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, వసతుల అభివృద్ధి సంస్థ) విభాగంపై పూర్తి స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదలందరికీ నాణ్యమైన వైద్యం పూర్తి ఉచితంగా, సులువుగా అందాలనే లక్ష్యంతో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటు-లోకి తీసుకొస్తున్నామని, అన్ని ఔషధ నిల్వల కేంద్రాలను పూర్తిస్థాయిలో పటిష్టపరుస్తున్నట్లు తెలిపారు. అన్ని సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని కేంద్రాలకు అదనం ఒక డీఈవోను, మరో ఇద్దరు ప్యాకర్లను నియమిస్తున్నామన్నారు. సీఎంఎస్‌లో పనిచేసే సిబ్బంది ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా డ్రస్ కోడ్ అందజేస్తున్నామని తెలిపారు.

విశాఖపట్టణంలోని కేజీహెచ్‌కు సిటీ , ఎమ్మార్ యంత్రాలను అతి త్వరలోనే అందజేస్తామన్నారు. జీజీహెచ్ కాకినాడ, జీజీహెచ్ కర్నూలుకు క్యాత్‌ల్యాబ్‌ను కూడా అతి త్వరలోనే సమకూరుస్తామన్నారు. తాజాగా కోవిడ్ కేసులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రులకు ప్రత్యేకంగా పరికరాలు అందుబాటులో ఉంచేందుకు రూ.130 కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. యూపీహెచ్‌సీలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఈ ఏడాది చివరికల్లా సేవలు అందజేయబోతున్న నేపథ్యంలో ఆయా ఆస్పత్రులకు రూ.220 కోట్లతో ప్రత్య